# పడకేసిన పారిశుధ్య నిర్వాహణ

-రోడ్లపై వరదలా పొంగిపొర్లుతున్న మురుగునీరు
-తీవ్రదుర్గంధం, దోమలు, పందుల.. స్వైరవిహారం
-అనారోగ్యాలతో కాలనీవాసుల ఇబ్బందులు
-స్వచ్ఛతహీ సేవా...ఫోటోల పోజులకే పరిమితమా..?
-దుండిగల్ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై వెల్లువెత్తుతున్న విమర్శలు


రోడ్లపై పారుతున్న మురుగునీరు



ధ్వంసమైన మ్యాన్‌హోల్స్(వృత్తంలో), మరమత్తులు చేపట్టక రోడ్డు పక్క కాలువ ఏర్పడి పారుతున్న మురుగునీరు

**హైదరాబాద్ సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** సీజనల్ వ్యాధులను అరికట్టడంలో ప్రధానమైన పారిశుధ్య నిర్వాహణలో అధికారులు బాధ్యాతా రహితంగా వ్యవహరిస్తున్నారు. సీజనల్ వ్యాధుల ఆరంభంలోనే అప్రమత్తమైన ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని హెచ్చరించింది. వ్యాధుల నివారణ, వ్యాప్తి చెందకుండా ఉండాలంటే ముఖ్యంగా పారిశుధ్య నిర్వాహణపై ప్రత్యేక దృష్టి కేటాయించాలని ఆదేశాలు జారీ చేసింది. వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ, లోతట్టు ప్రాంతాలు, నీరు నిల్వ ఉండే ప్రదేశాలతో పాటు రోడ్లపై మురుగు నీరు పారకుండా తగు చర్యలు చేపట్టాలని సూచించింది. అయితే ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయడంలో దుండిగల్ మున్సిపల్ అధికారులు వైఫల్యం చెందారు. పారిశుధ్య నిర్వాహణను మెరుగుపరచడంలో నిర్లక్ష్యమే కనిపిస్తుంది. ఇందుకు పలుకాలనీల్లో ఎక్కడి వ్యర్థాలు అక్కడే నిల్వ ఉండడం, రోడ్లపై మురుగు ఉరకలేయడమే నిదర్శనంగా పేర్కొనవచ్చు.

**రోడ్లపై వరదలా పారుతున్న మురుగునీరు....**

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని కొంతకాలంగా పారిశుధ్య నిర్వాహణ పడకేసింది. పలు కాలనీలలో రోడ్లపై వరద నీరును తలదన్నేలా మురుగు నీరు పారుతుంది. ఫలితంగా ముక్కుపుటలు అదిరేలా తీవ్ర దుర్గంధం వెలువడుతుంది. వీపరీతమైన దోమలతో పాటు పందులు స్వైర విహారం చేస్తున్నాయి. అడుగు తీసి అడుగు వేయకుండా ఎక్కడికక్కడ వ్యర్థాలు పేరుకు పోతున్నాయి. పలుచోట్ల ఇంట్లో నుండి రోడ్డు మీదకు రాలేని దుస్థితి నెలకొంది. ఓవైపు మురుగు నీటి దుర్గంధం, మరోవైపు దోమల వ్యాప్తి చెందడంతో ఆయా కాలనీవాసులు అనారోగ్యాల భారీన పడుతున్నారు. డ్రైనేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కాలనీవాసులు అధికారులు దృష్టికి తీసుకెళ్ళిన ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం బ్లీచింగ్, ఫాగింగ్ చేయకపోడం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా పేర్కొంటున్నారు. స్వచ్ఛత హీసేవా అంటే ఇదేనా అంటూ మండిపడుతున్నారు.

**స్వచ్ఛతహీ సేవా..ఫోటోల పోజులకే పరిమితమా...?**

స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా స్వచ్ఛతహీ సేవా2024 సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 వరకు నిర్వహిస్తారు. రోజుకు ఒక అంశంపై కార్యక్రమం చేపడుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తుంటారు. స్వచ్ఛత హీసేవా దుండిగల్ మున్సిపాలిటీలో అధికారులు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. అది ఏలా అంటే సదరు అంశానికి సంబంధించి ఏటువంటి సమస్యలు లేని కాలనీలు ఎంపిక చేయడం. ఆప్రాంతానికి వెళ్ళడం ఓఫ్లెక్సి చూపుతూ సిబ్బంది పనిచేయడం వారిని పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు చూస్తుండగా నాలుగు ఫోటోలు తీయడంతో కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసినట్లు అధికారులు భావిస్తున్నప్పటికి, చూసిన జనాలు మాత్రం ఇది ఫోటోలకు ఫోజులు ఇవ్వడం కోసమే కార్యక్రమం చేపడుతున్నారని వాపోతున్నారు.

**అధికారుల తీరుపై విమర్శల వెల్లువ....**

విధి నిర్వాహాణలో మున్సిపల్ అధికారులు బాధ్యాతారహితంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సమస్యల పరిష్కరించాలని పదేపదే విజ్ఞప్తి చేసిన పట్టించుకోవడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. పారిశుధ్య నిర్వాహణ పరిస్థితి మరింత దయానీయంగా మారిందని, ఈవిషయంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని పలు కాలనీవాసులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించకుంటే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని స్థానికులు పేర్కొంటున్నారు.



# హైదరాబాద్ వార్త

# సుందరీకరణ పేరుతో మా ఇళ్లను కూల్చొద్దు

-జిల్లా కలెక్టరేట్ ముందు మూసి నిర్వాసితుల ధర్నా


కలెక్టరేట్ ట్ ముందు ధర్నా చేస్తున్న మూసీ బాధితులు

**హైదరాబాద్, సెప్టెంబరు 30,ప్రభాతవార్త:** మూసీ సుందరీకరణ పేరుతో ఇళ్లను కూల్చే ప్రతిపాదనలు విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం లక్డీకపూల్‌లోని హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ ముందు మూసి నిర్వాసితుల సంఘం ధర్నాకు దిగింది. మూసిని అభివృద్ధి చేస్తామంటూ పేదలపైన ప్రతాపం చూపపించవద్దని ఇళ్లు కూల్చకుండా అడ్డుకోవాలంటూ ఆందోళన చేశారు. అష్ట కష్టాలు పడి డబ్బులు పెట్టి ఇండ్లను నిర్మించుకున్నామని తమ పేరుతో రిజిస్టర్ కూడా జరిగాయని వాపోయారు. చిన్నచిన్న కూలీ పనులు చేసుకుంటూ ఆటోలు, రిక్షాలు నడుపుకుంటూ కుటుంబాలను పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. ఇంటి రిజిస్ట్రేషన్ పట్టాలు ఉన్నాయని, కరెంట్, నల్లా బిల్లులు, ప్రాపర్టీ టాక్స్ ఇవన్నీ కడుతున్నామని ప్రభుత్వం తమకు అన్ని హక్కులు కల్పించిందన్నారు. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా సంస్థ పేరుతో ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్, మూసీ రివర్‌బెడ్ అని చెప్పి తమ ఇండ్లను కూల్చే ప్రయత్నం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. తమని సిటీకి 30కిలోమీటర్ల దూరంలో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇండ్లకు పంపించడం ఎంత వరకు న్యాయమన్నారు. ఊర్లో పొలాలు అమ్ముకుని, తమ మెడలో ఉన్న బంగారం అమ్ముకుని బ్యాంక్‌లోను తీసుకుని ఇళ్లు కట్టుకున్నామన్నారు. ఇప్పటికీ ఆఇంటి అప్పు తీరుక నానాకష్టాలు పడుతున్నామన్నారు.

మూసీఅభి వృద్ధి పేరు చెప్పి తమ ఇండ్లను తొలగిస్తే మా బతుకులు వీధినపడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.

# అన్ని రంగాల కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

-ఐఎఫ్‌టియూ జాతీయ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు
-ఐఎఫ్‌టియూ జాతీయ కమిటీ పిలుపులో భాగంగా ఛలో హైదరాబాద్


ధర్నానుద్దేసించి ప్రసంగిస్తున్న ఐఎఫ్‌టియూ జాతీయ అధ్యక్షులు సాధినేని వెంకటేశ్వరరావు

**ధర్నాచౌక్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** అన్ని రంగాల కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని ఐఎఫ్‌టియూ జాతీయ అధ్యక్షులు సాధినేని వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం ఐఎఫ్‌టియూ జాతీయ కమిటీ పిలుపుమేరకు దేశవ్యాప్త ఆందోళనలలో భాగంగా ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ఛలో హైదరాబాద్ పేరుతో మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేసించి సాధినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మన బ్రతుకులు బాగుపడతాయని అనేక పోరాటాలు చేసిన మోటర్ కార్మికులకు తెలంగాణ సాధించుకున్నప్పటికీ వారి బతుకులలో ఎలాంటి మార్పు రాలేదని అన్నారు. తక్షణమే మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలని, విధి నిర్వహణలో చనిపోయిన మోటార్ కార్మికులకు పది లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇండ్లు లేని మోటార్ కార్మికులకు ప్రభుత్వ పరంగా ఎటువంటి షరతులు లేకుండా గృహలక్ష్మి పథకం అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టియూ జాతీయ ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు డ్రైవర్లను బాద్యులను చేసే 2019 రోడ్డు సేఫ్టీ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, ఆర్టీఏ ఆఫీసులో అవినీతిని అరికట్టాలని డిమాండ్ చేశారు. జాతీయ ఉపాధ్యక్షులు బి.ప్రదీప్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆటో కార్మికులకు సంవత్సరానికి 12వేలు తక్షణమే చెల్లించాలని, చదువుకున్న నిరుద్యోగులకు ప్రభుత్వ పరంగా సబ్సిడీలలో ఋణ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ ధర్నా కార్యక్రమంలో ఐఎఫ్‌టియూ అధ్యక్షులు ఐ.కృష్ణ, అనూరాధ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఎం.శ్రీనివాస్, ఆర్.జనార్దన్ వివిధ జిల్లాల నుండి వచ్చిన కార్మికులు పాల్గొన్నారు.

# పోలీసు అంటేనే క్రమశిక్షణకు మారుపేరు

-ట్రాఫిక్ విద్యకు ప్రాధాన్యత
-గోషామహల్‌లో రిజర్వు సబ్ ఇన్‌స్పెక్టర్‌లకు శిక్షణ



**బెగంపేట్ సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :** పోలీసు అంటేనే క్రమశిక్షణకు మారుపేరు.. మనందరం క్రమశిక్షణగల శాఖలో పనిచేస్తున్నాం కాబట్టి ముందుగా మనమే తప్పక ట్రాఫిక్ నియమాలు పాటించాలని బేగంపేట టిటిఐ ఏసీపీ జి.శంకర్రాజు అన్నారు.సోమవారం హైదరాబాద్ సీపీ సివిఆనంద్,అడిషనల్ సీపీ ట్రాఫిక్ విశ్వప్రసాద్ ఆదేశాల మేరకు గోషామహల్ నందు రిజర్వు సబ్ ఇన్‌స్పెక్టర్‌లకు ట్రాఫిక్‌జామ్, రద్దీని ఎలా తగ్గించాలి, ట్రాఫిక్ విద్యకు ప్రాధాన్యత అనే అంశంపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని అందుకు రహదారులపై విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. పోలీసు అధికారిగా ఎల్లపుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు అవసరమైన సహాయం చేస్తుండాలన్నారు. వాహనాల సంఖ్య రహదారి లేదా కూడలి సామర్థ్యాన్ని మంచి ఉన్నపుడు ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడతాయన్నారు.ట్రాఫిక్ జామ్‌ల వలన సమయం,పెట్రోల్, ఇతర వనరులు నష్టపోతాయన్నారు. గాలిని కలుషితం చేయడమే కాక శబ్దాన్ని కూడా కలిగిస్తాయన్నారు. ట్రాఫిక్ జామ్ సమస్యలను తగ్గించడానికి అనువైన మార్గం ప్రభావిత ప్రాంతంలో కారు ప్రయాణ డిమాండ్‌ను తగ్గించడం, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్, సైక్లింగ్ వంటి ఇతర పద్ధతుల వినియోగాన్ని పెంచడం ద్వారా ట్రాఫిక్ జామ్‌ను నివారించవచ్చన్నారు.పట్టణ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ అత్యంత ప్రభావవంతమైన మార్గాలలో ఒకటి అని చెప్పవచ్చు.ఈ కార్యక్రమంలో 58 మంది రిజర్వు సబ్ ఇన్‌స్పెక్టర్‌లు, టిటిఐ గోషామహల్ ఇన్‌స్పెక్టర్‌హరీష్ ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మూసీనది పరీవాహక బాధితులకు బిఆర్ఎస్ అండ : కెటిఆర్


సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ మాట్లాడుతున్న దృశ్యం

**చార్మినార్,సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** పాతబస్తీలోని మూసీ నది పరివాహక ప్రాంతంలోని పేద ప్రజలకు బిఆర్ఎస్ అన్ని విధాల అండగా ఉంటుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెశిడెంట్,మాజీ మంత్రి కేటిఆర్ అన్నారు.బహదూర్‌పుర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని మహమూద్ నగర్,అసద్‌బాబానగర్ ప్రజలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన సోమవారం రాత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేటిఆర్ మాట్లాడుతూ మూసీ నది పరివాహక పేద ప్రజలు భయపడ వద్దని, ఈ విషయమై అవసరమైతే సుప్రీం కోర్టుకు వెళతామని తెలిపారు.మూసి నది పరివాహక బాధితులకు అండగా ఉంటామని మాజీ మంత్రి కేటిఆర్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి,కౌశిక్ రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి,ఎమ్మెల్సీ మహమూద్ అలీ,మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్,బిఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,కార్తీక్‌రెడ్డి,హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి పుస్తె శ్రీ కాంత్,బహదూర్‌పుర నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి మీర్ ఇనాయత్ అలీ బాక్రీ,కిషన్ బాగ్ డివిజన్ బిఆర్ఎస్ ఆధ్యక్షులు సాయి కిరణ్,ప్రజలు పాల్గొన్నారు.కాగాబహదూర్‌పుర మండల కార్యాలయం వద్ద మూసీ నది బాధితులు నిర్వహించిన ధర్నాలో ఎంఐఎం కార్పొరేటర్లు పాల్గొన్నారు.ధర్నాలో పాల్గొన్న ఎంఐఎం కార్పొరేటర్లు మహ్మద్ సలీం,ఖాజా ముబాషీరుద్దీన్,అబ్దుల్ ఖాదర్, నవాజుద్దీన్‌లను పోలీసులు అరెస్ట్ చేసి ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మికి అస్వస్థత

**హైదరాబాద్, సెప్టెంబరు 30,ప్రభాతవార్త:** హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి స్వల్ప అస్వస్థకు గురయ్యారు. ఈమేరకు సోమవారం హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో చేరినట్లు సమాచారం. విజయలక్ష్మికి డాక్టర్లు పలు టెస్టులు నిర్వహించినట్లు తెలుస్తుంది. ఛాతినొప్పితో ఆసుపత్రిలో చేరిన విజయలక్ష్మి కి ప్రమాదమేమీ లదేని ఆమె ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు తెలిపారు.


గాంధీ జయంతి సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బాపూఘట్‌ను సందర్శించి బాపు సమాధి సెంట్రల్ హాల్,గాంధీ విగ్రహం వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

## ప్రణాళిక తయారు చేసుకోవాలి : సిపి సివి ఆనంద్

**పంజగుట్ట, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త):** పదవీ విరమణ తర్వాత ఏమిచేయాలి అనేదానిపై ముందస్తుగా అందరూ ఒక ప్రణాళిక తయారు చేసుకోవాలని నగర పోలీసు కమీషనర్ సివి ఆనంద్ వ్యాఖ్యానించారు. సోమవారం నగర పోలీసు కమీషనర్ కార్యాలయంలో పదవీ విరమణ పొందినవారి గురించి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందస్తు ప్రణాళిక లేనిచో మానశికంగా ఎన్నో సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రతిరోజూ ఏదో ఒక పనిచేస్తూ ఉంటే ఆరోగ్యంగా ఉంటామన్నారు. రిటైర్ మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి రావలసిన అన్ని బెన్‌ఫిట్స్ సకాలంలో అందేలా చూస్తామన్నారు. మీరు పోలీసు శాఖకు అందించిన సేవలు మరువలేనివని, ఇకముందు కూడాఎలాంటి సమస్య వచ్చినా మాతో సంప్రదించాలని కోరారు. కార్య క్రమంలో జాయింట్ సీపీ పరిమళా హానా,చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌పి. శ్రీనివాస్, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు శంకర‌రెడ్డి పాల్గొన్నారు.

## నిషేధిత ఇంజక్షన్‌లు కలిగిన ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

**పంజగుట్ట, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త):** నిషేధిత ఇంజక్షన్‌లతో ప్రయాణిస్తున్న ఇరువురిని పంజగుట్ట పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అమీర్‌పేట ప్రాంతంలో జనరల్ చెకప్ చేస్తున్న పంజగుట్ట పోలీసులకు అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వెళుతూ కనిపించారు. వెంటనే వారిని ఆపి బైక్ చెక్ చేయగా నిషేధిత మత్తు ఇంజక్షన్‌లను కలిగి ఉండడంతో వారిని విచారించగా అవి నిషేధిత ఇంజక్షన్‌లని వారు అంగీకరించారు.నిందితులుగా మహ్మద్‌నయీముద్దీన్, సిద్ధులను అరెస్ట్ చేసి తదుతరి విచారణ నిమిత్తం ఔషధ నియంత్రణ శాఖ అధికారులకు అప్పగించారు.

## ద్విచక్ర వాహనాలు చోరి నిందితులు అరెస్టు..



వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ కె.సురేష్ కుమార్, ఏసీపీ జి.హనుమంతరావు

**సంజీవ్‌రెడ్డి నగర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త** ద్విచక్ర వాహనాలు చోరీ చేస్తూ పట్టుపడకుండా తప్పించుకుంటూ తిరుగుతున్న ముగ్గురు నిందితులను సనత్‌నగర్ పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. సోమవారం సనత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బాలానగర్ డీసీపీ కె.సురేష్ కుమార్, ఏసీపీ జి.హనుమంతరావులు వివరాలు వెల్లడించారు. ఈ నెల 29 ఆదివారం సాయంత్రం 6 గంటల సమయంలో సనత్‌నగర్ డిఐ నాగిరెడ్డి నేతృత్వంలో ఎర్రగడ్డ చౌరస్తాలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమాస్పదంగా ముగ్గురు వ్యక్తులను గుర్తించారని, వీరిలో శివశంకర్ (20), గోవిందా (19), మరొకరు మైనర్‌గా ఉన్నట్లు గుర్తించారు. వీరిని విచారించగా 9 ద్విచక్ర వాహనాలు దొంగలించినట్లుగా తెలిపారు. వీటిలో రెండు బైకులు సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బోరబండ, బాలానగర్, కూకట్‌పల్లి, మియాపూర్, చందానగర్, కెపిహెచ్‌భి తదితర ప్రాంతాల నుండి ఒక్కొక్క బైక్ దొంగలించినట్లు తెలిపారు. వాటిని రికవరి చేసినట్లు తెలిపారు. గతంలో ఏ1 శివశంకర్ పైన గోల్కొండ పోలీస్ స్టేషన్, జగద్గిరిగుట్ట, కూకట్‌పల్లిలో 6 కేసులు నమోదు అయినట్లు తెలిపారు. ఏ2 గోవిందాపైన గోల్కొండ, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో 4 కేసులు నమోదు అయినట్లు తెలిపారు. వీరు 2022లో అరెస్టు అయ్యి జైలుకు వెళ్లడం జరిగింది. వీరిని చాకచక్యంగా వ్యవహరించి పట్టుకున్నందుకు ఐ.నాగిరెడ్డిని వారి సిబ్బందిని డిఎస్‌పి సురేష్ కుమార్ అభినందించారు. ఈ సమావేశంలో సనత్‌నగర్ ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసులు, డిఐ నాగిరెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించడం కోసమే ప్రజావాణి

-జిహెచ్‌ఎంసి కమిషనర్ అమ్రపాలి


ప్రజావాణిలో వినతులు స్వీకరిస్తున్న కమిషనర్ అమ్రపాలి కాట తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 30,ప్రభాతవార్త:** ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసమే ప్రజావాణి కార్యక్రమమని సమస్యలు పరిష్కరించడంపై ఆయా అధికారులు దృష్టిసారించాలని జిహెచ్‌ఎంసి కమిషనర్ అమ్రపాలి కాట అధికారులను ఆదేశించారు. జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి వివిధ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ నగరం నలుమూల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను అడిగి తెలుసకుంటూ విజ్ఞప్తులు స్వీకరించారు. ఆయా అర్జీలను సంబంధిత అధికారులకు అందజేసి వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలని సూచించారు. మొత్తం 42 విన్నపాలురాగా అందులో టౌన్‌ప్లానింగ్ 23, ఈఎన్‌సి 4, ట్యాక్స్ విభాగం 4, స్పోర్ట్స్ 3, డిప్యూటీ కమిషనర్‌లకు సంబం ధించి 2, యుబిడి అడ్వర్టైజ్‌మెంట్ ,ఎలక్షన్, హెచ్‌ఎండబ్ల్యూఎస్ ,ఎస్టేట్ విభాగాలకు ఒకటి చొప్పున విన్నపాలు వచ్చాయన్నారు. ఈకార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు నళినీ పద్మావతి, వేణుగోపాల్‌రెడ్డి, సత్యనారాయణ, అడిషనల్ సిసిపిలు ప్రదీప్‌కుమార్, గంగాధర్, జాయింట్ కమి షనర్ మహేష్‌కులకర్ణి, ఆయా విభాగాలకు చెందిన అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మెట్రో ప్రయాణికులకు గుడ్‌న్యూస్

మార్చి 31 వరకు ఆఫర్లు పొడిగింపు



**హైదరాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త** ప్రయాణికులకు హైదరాబాద్ మెట్రో రైలు గుడ్ న్యూస్ చెప్పింది. ప్రయాణికులకు అందిస్తున్న ఆఫర్లను పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు అందిస్తున్న ఆఫర్లను 2025 మార్చి 31 వరకు ఆఫర్లు పొడిగించినట్లు సంస్థ ప్రకటించింది. ప్రస్తుతం అందిస్తున్న సూపర్ సేవర్-59, స్టూడెంట్ పాస్, సూపర్ ఆఫ్ పీక్ ఆఫర్లను వచ్చే ఏడాది మార్చి వరకు పొడిగించడం పట్ల ప్రయాణికులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. అలాగే అక్టోబరు 6 నుంచి నాగోల్, మియాపూర్ మెట్రో స్టేషన్లలో నామమాత్రపు పార్కింగ్ ఫీజు వసూలు చేయనున్నట్లు ప్రకటించింది.

## వక్ఫ్ బిల్లుపై సూచనలు చేశా : మల్కకొమురయ్య



సూచనల పత్రాన్ని అందజేస్తున్న మల్కకొమురయ్య

**కంటోన్మెంట్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** దేశమంతటా వక్ఫ్ బోర్డు ఆస్తులతో సంబంధం ఉన్న వేలాదిమంది వ్యక్తులపై ప్రభావం చూపుతున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి తన వంతుగా ప్రతిపాదనలు చేసినట్లు పారిశ్రామిక వేత్త, విద్యావేత్త మల్క కొమురయ్య తెలిపారు. వక్ఫ్ సవరణ బిల్లు 2024కు మద్దతుగా కోల్లాది పిషన్లు స్వీకరించిన తర్వాత సంయుక్త పార్లమెంటరీ కమిటీ తాజాగా నగరంలో సమావేశమైన సందర్భంగా తాను తగిన సూచనలు చేసినట్లు పేర్కొన్నారు. సోమవారం మహేంద్రహిల్స్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాను తగిన వక్ఫ్ ఆస్తులపాలనకు అర్థ వంతమైన, శాశ్వతమైన సంస్కరణలు తీసుకురావడానికి దోహ దపడే విధంగా సమగ్ర కార్యపత్రాన్ని జేపీసీ చైర్మన్ జగదాంబిక పాల్‌కు అందజేసినట్లు ఆయన తెలిపారు. కాగా జేపీసీ సభ్యులు అపరాజిత సారంగ, తేజస్వీ, సూర్య, డికె అరుణలను కూడా కలిసి ఈ మేరకు నివిధిక అందజేసినట్లు పేర్కొన్నారు.

### శారీరక మానసిక వికాసానికి క్రీడలు దోహదం

**-జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.రోహిణి**



బహుమతులు అందించిన జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.రోహిణి

**చిక్కడపల్లి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** విద్యార్థుల సంపూర్ణ నైపుణ్యాలు వెలుగులోకి రావాలంటే జిల్లా, మండల స్థాయి క్రీడలు ఎంతగానో దోహదపడ్తాయని హైదరాబాద్ జిల్లా విద్యాశా ఖాధికారి ఆర్.రోహిణి అన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్ల ఇది సాధ్యమవుతుం దన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాల విద్యార్థులు కోకో, కబడ్డి పోటీలలో తృతీయ స్థానంలో నిలిచి బహుమతులు పొందారు. కార్యక్రమంలో జిల్లా డిఈఓ చిరంజీవి, డిప్యూటీ ఐవోస్ స్వరూపారాణి, కళాశాల కరస్పాం డెంట్ సరోజ వివేక్, పీఈటి సురేశ్ తదితరులు పాల్గొన్నారు. శారీరక మానసిక దృఢత్వానికి, వికాసానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. విద్యార్థులు నిరంతరం తర్ఫీదు పొంది మరిన్ని పోటీలలో పాల్గొనాలని, గెలుపోటములు సహజ మేనని అన్నారు. క్రీడల అభివృద్ధికి తమ కళాశాలలో సౌకర్యాలు, క్రీడాసామాగ్రిని అందిస్తామని, మరింత పట్టుదలతో కృషి చేసి నిరంతర సాధన ద్వారా గొప్ప విజయాలను సాధించాలని సరోజా వివేక్ ఆకాంక్షించారు.

### 'జాషువా సాహిత్యం దళితజన ఆక్రోశం ఆవేదన



ప్రసంగిస్తున్న శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్

**చిక్కడపల్లి సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** గుర్రం జాషువా సాహిత్యం దళిత జనుల ఆక్రోశం ఆవేదనల సహితం అని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్ లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. సోమవారం సాయం త్రం ఎందరోమహానుభావులు మధురస్మృతులు కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన పద్మవిభూషణ్ డాక్టర్ గుర్రం జాషువా సంస్మరణ సభ జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరై ఆచార్య కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ నవయుగ కవి చక్రవర్తి గా, కవికోకిలగా సుప్రసిద్ధులు అయిన గుర్రం జాషువా తన కవితాప్రతిభతో తెలుగు సాహితీలోకంలో ప్రజ్వరిల్లిన తేజోమూర్తి, విశ్వమానవుడు అని అన్నారు. ఆయన రచనల్లో గొప్ప ఉదాహరణ జాషువా రచించిన 'గబ్బిలం' కావ్యం అని అన్నారు. ఆధునిక తెలుగు కవుల్లో ప్రముఖ స్థానం పొందిన ఆయన సమ కాలీన కవిత్వ వరవడియైన భావ కవిత్వపు రీతి నుంచి పక్కకు జరిగి, సామాజిక ప్రయోజనం ఆశించి రచనలు చేశారని, ఆయన రచించిన 'శిశువు' కావ్యం తెలుగు సాహిత్యంలో అత్యుత్తమైనదిగా గుర్తింపు పొందిందన్నారు. సంప్రదాయవాది విశ్వనాథ సత్యనారా యణతో పాటు దళిత ఉద్యమ కవి అయిన జాషువాను కూడా స్మరిస్తూ సమావేశాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్త జల్డి విద్యాధరరావు, సంఘసే వకుడు కోళ్ళ సుధాకర్, సాహితీవేత్త, కవి కోయి కోటేశ్వరరావు, సంఘసేవకులు భవానీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### కర్లింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు క్రీడాకారులు

**సైఫాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** అక్టోబరు 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు పుదుచ్చేరిలోని రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడి యంలో 3వ నేషనల్ ఫ్లోర్ కర్లింగ్ ఛాంపియన్ షిప్-2024 పోటీలు ప్రారంభం కానున్నాయని కర్లింగ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డా.రొయ్యూరు సురేష్, వసంతమాధురి తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనేందుకు తెలం గాణ రాష్ట్రం నుంచి 8 మంది క్రీడాకారులు బిఎం పవన్‌కుమార్, ఎం.నాగఅక్షయ, మేజర్ పద్మజ, ఎం.లక్ష్మీచైతన్య, జి.కృష్ణమూర్తి, ఆర్.ప్రత్యూష, వసంత మాధురిలను ఎంపిక చేయడం జరిగిందని సోమవారం బషీర్‌బాగ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు తెలిపారు. ఇతర రాష్ట్రాలకు భిన్నంగా పోటీ ఇచ్చి తెలంగాణకు పథకాలు సాధిస్తామని వారు తెలిపారు.

### నేడు కెటిఆర్ పర్యటనను విజయవంతం చేయాలి



కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు

**హైదరాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** గోల్నాక డివిజన్ లంక (తులసిరామ్‌నగర్)లో మంగళవారం బిఆర్ఎస్ కార్యనిర్వా హక అధ్యక్షుడు కెటిఆర్ పర్యటిస్తున్న నేపథ్యంలో ఉదయం 10 గంటలకు పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనా లని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం ఆయన డివిజన్‌లోని అంబేద్కర్‌నగర్, న్యూ కమలానగర్ పర్యటించి, కార్యకర్తలతో కలిసి మాట్లాడారు. మూసి పరివాహిక ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాల పేరుతో బుల్డోజర్‌లు తీసుకువచ్చి భయానక వాతావరణాన్ని పాలకులు సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. హైడ్రా విషయంలో తాము ప్రజలకు అండ గా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## బిసిలకు రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయాలి : రామచందర్‌యాదవ్

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాలను బలోపేతం చేసి రాజ్యాధికారం దిశగా ఉద్యమించాల్సిన అవశ్యకత ఎంతై నా ఉందని తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్‌యాదవ్ పిలుపునిచ్చారు. శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని నేతాజీనగర్ గుల్‌మోహర్‌పార్క్‌లో బీసీ ఐక్యసంఘం నూతన కమిటీ ఎన్నిక,కార్యవర్గ సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచందర్‌యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో శేరిలింగంపల్లి నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యుల జాబితాను బీసీ సంఘాల నేతలు మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాలను గ్రామీణ స్థాయి నుంచి మండల,మునిసిఫల్, రాష్ట్రస్థాయి వరకు సుమారు 3వేల 300 సంఘాలను ఏర్పాటు చేసి, బీసీ మహాసభను బలోపేతం చేసి అధికారమే అంతిమ లక్ష్యంగా పోరాటం చేయాలని ఆయన పిలుపుని చ్చారు. సంఘ నియమ,నిబంధనలకు కట్టుబడి సభ్యులు ఆఫీస్‌బేరర్ స్,అభిమానులు కాలనీ అభివృద్ధికి అదే రకంగా ఐక్యమత్యంతో సంఘటిత సమన్వయంతో కలిసిమెలిసి పనిచేయాలని కోరారు. జీహెచ్‌ఎంసీలో కూడా బీసీ ఐక్యవేది కలను విస్తరించి రాబోయే ఎన్నికలలో ఎమ్మెల్యే స్థానాలను అధికంగా గెలిచి బీసీని ముఖ్యమంత్రిని చేయటమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, స్థానిక ఎన్నికలలో బీసీల కు పక్కాగా రిజర్వేషన్లను అమలు జరిగాలని, అదే విధంగా జనగణన చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ



తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర అద్యక్షులు భేరి రామచందర్‌యాదవ్ తదితరులు

కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు అర్‌కే సాయన్న ముదిరాజ్,కాలనీ సభ్యులు యాదగిరి, సైదులు, రమేశ్, శివాజీ,సాయికుమార్, వెంకన్న,నరేందర్ గౌడ్,నోములు శ్రీకాంత్ గౌడ్, సుధాకర్,మహేశ్,సత్యం, సాయి, సత్యనా రాయణ తదితరులు పాల్గొన్నారు.

**నేతాజీనగర్‌కాలనీ నూతన కమిటి ఎన్నిక**

తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్య వేదిక నేతాజీనగర్ కాలనీ కమిటీ ని ఎన్నిక జరిగింది. నేతాజీనగర్ బీసీ ఐక్యవేదిక అధ్యక్షు లుగా యాదగిరి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బి.సైదులు, సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శిగా నరేందర్,ఆర్గనైజింగ్ శెక్రటరీగా డి.రమేశ్,ఉప కార్యదర్శిగా ఎన్.నర్సింహా, కోశాధి కారిగా జి.లింగయ్య,ఎగ్జిక్యూటివ్ వర్కింగ్ కమిటీ సభ్యులు గా టి.సాయికుమార్,వి.వెంకన్న, శివాజీలను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులకు బీసీ కండువాలతో సత్కరించిన బీసీ ఐక్యవేదిక నేతలు భే రాంచందర్‌యాదవ్, ఆర్‌కే సా యన్నలు నూతన కార్యవర్గసభ్యులతో పదవిప్రమాణ స్వీకారం చేయించారు.

### "తెలుగు తరంగం" పేరుతో ఫుడ్‌ఫెస్టివల్

**ఒకేచోట 150 రకాల వంటకాల ప్రదర్శన**

**హైదరాబాద్, సెప్టెంబరు 30,ప్రభాతవార్త:** సోమాజిగూడలోని రిజెన్సీ కాలేజ్ ఆఫ్ కలినరీ ఆర్ట్స్ అండ్ హోటల్‌మేనేజ్‌మెంట్ కాలేజీలో సోమవారం "తెలుగు తరంగం"పేరుతో ఫుడ్‌ఫెస్టివల్‌ను నిర్వహించారు. మాటలే మణిహారం థీమ్‌తో తెలంగాణ ఆంధ్ర హైదరాబాది స్పెషల్ వంటకాలను విద్యార్థులు వండి వార్చారు. రానున్న బతుక మ్మ పండుగలను సూచిస్తూ రకరకాల వంటకాలను ప్రదర్శిం చారు. దాదాపు 150రకాల వంటకాలను ఒకేచోట వండి ఫెస్టివల్‌లో ప్రదర్శించారు. ముఖ్యంగా తెలంగాణ ప్రసిద్ది చేందిన నాటుకోడి కూర, చేపల పులుసు, బోటికూర, తల కాయ కూర, పాయశోర్వ, పచ్చిపులుసు, సకినాలు, దమ్ బిర్యాణి, కబాబ్, నల్లిగోష్ బిర్యాని, గుడాలు వంటి రకరకాల పిండి వంటలతో పాటు తెలంగాణ రుచులను ప్రదర్శించా రు. దీంతోపాటు ఆంధ్రాలో రెండు రకాల పులిహోరలు, దద్దోజనం, బాదుషా, రాగిసంకంటి, నాటుకోడి, ముద్ద, ప్రఖ్యాతి గాంచిన తెలుగింటి బోజనం అరిటాకుపై వడ్డించి అందిరినీ ఆకట్టుకున్నారు. ఈసందర్భంగా కాలేజీ వైస్ ప్రిన్సి పల్ ఉమా మాట్లాడుతూ మనతెలుగు సంస్కృతిని విద్యా ర్థులకు తెలియజేసేలాగా ప్రాక్టికల్ నాలెడ్జ్‌లో భాగంగా ఈకా ర్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే అంతరించి పోతున్న సాంప్రదాయ వంటకాలను వెలికి తీస్తూ నేటి తరానికి తెలుగింటి కట్టుబొట్టుతో పాటు ఆహార వ్యవహారాల ను అలవాటు చేసేవిధంగా ఫుడ్‌ఫెస్టివల్ నిర్వహించినట్లు తెలి పారు. ఈసందర్భంగా తెలంగాణ ఆంధ్ర సంస్కృతి ఉట్టిపడేలా బతుకమ్మలు..పోతరాజుల గెటప్‌లో విద్యార్థులు ఆడిపాడారు.

### తిరుపతి లడ్డూ వివాదంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

**-కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



సమావేశంలో పాల్గొన్న స్వామిజీ దుర్గ నంద పూరి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** తిరుపతి లడ్డూ వివాదంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.ఆరాంఘర్ చౌరస్తాలో సోమవారం విహెచ్‌పి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ప్రదర్శనలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ దేవాలయాలపై ప్రభుత్వం పెత్తనం వై దొలగాల ని,పీఠాధి పతులు,స్వామీజీలు,ఆధ్యాత్మిక,సామాజిక వేత్తల తో ధార్మిక పరిషత్‌ను ఏర్పాటు చేసి దేవాలయ వ్యవస్థను నిర్వహించాలని తెలిపారు.దేవాలయాల్లో అన్యమత ఉద్యోగస్తులను వెంటనే తొలగించి,అన్యాక్రాంతమైన దేవాల యాల భూములను స్వాధీనం చేసుకోవాలని ఆయన డిమాం డ్ చేశారు.ఈ కార్యక్రమంలో స్వామిజీ దుర్గ నంద పూరి, సిటి విహెచ్‌పి ఉపాధ్యక్షులు పాండు చారి,భజరంగ్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాహుల్,దీపక్, శ్రీను,మహేందర్, అజ య్,సాయి,శ్రీ కాంత్,మల్లారెడ్డి,మల్లేష్ యాదవ్,అడికే జనార్దన్,మురళీధర్ రెడ్డి,సంతు గౌడ్,శ్రీ కాంత్ రెడ్డి,పాండు యాదవ్,భాస్కర్,బొక్కా బాల్‌రెడ్డితో పాటు ఆర్ఎస్ఎస్, ఎబివిపి.విహెచ్‌పి సభ్యులు,యువకులు పాల్గొన్నారు.

### లలితాంబ దేవాలయం కమిటి నూతన కార్యవర్గం



శ్రీ లలితాంబ దేవాలయం కమిటి నూతన కార్యవర్గం

**యాకుత్‌పుర,సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** పాతబస్తీ ఉప్పుగూడ లలితాబాగ్‌లోని శ్రీ లలితాంబ దేవాలయం కమిటి నూతన కార్యవరాన్ని దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో ఎన్నుకున్నారు.శ్రీ లలితాంబ దేవాల యం కమిటి చైర్మన్‌గా పి.రాహుల్,ట్రస్ట్ సభ్యులుగా ఎన్. వెంకటేష్ యాదవ్,టి.అనిల్ సింగ్,పి.కిరణ్‌కుమార్,లక్ష్మీ భాయి నియమితులయ్యారు.శ్రీ లలితాంబ దేవాలయం కమి టి కొత్త కార్యవర్గాన్ని సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజు యాదవ్,ముత్యం యాదవ్‌లు అభినందించారు.ఈ కార్యక్ర మంలో దేవాదాయ శాఖ అధికారి పూర్ణచందర్,ఇన్‌స్పెక్టర్ బి.సురేఖతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పాతబస్తీలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలకు ఏర్పాట్లు

**చార్మినార్,సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** చాంద్రాయణగుట్టలోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత,శ్రీ చెన్న మల్లిఖార్జున స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ దేవి నవరాత్రి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించటానికి ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయి.శ్రీ భ్రమరాంబ దేవి యొక్క పున: ప్రతిష్ట చేసి 12 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా అమ్మ వారికి సహస్ర చండీ యాగ పూర్వక పుష్కర కుంభాభిషేక మహోత్సవం జరపనున్నామని దేవాలయం నిర్వహకులు కోటీ అనిల్ కుమార్,కోటీ హరీష్ కుమార్‌లు వెల్లడించారు. మహోత్సవాలను నిర్వహించటానికి తిరుపతి నుంచి దాదా పు ముప్పై ఐదు మంది శైవాగమ పండితులు వస్తున్నారని వారు తెలిపారు.ఉత్సవాలలో భాగంగా బ్రహ్మ సూత్ర శివ లింగం,కాలభైరవ స్వామి వారి ప్రతిష్టా కార్యక్రమాలు ధ్వజ స్థంభ ప్రోక్షణ,సహస్ర కళశాలతో కుంభాభిషేకం,శిఖర కలశ ప్రతిష్టా తదితర కార్యక్రమాలు జరగ నున్నాయని వారు తెలియజేశారు.కాగాపాతనగరంలో శ్రీ దేవి శరన్నవ రాత్రి మహోత్సవాలను వైభవంగా నిర్వహించటానికి వివిధ దే వాలయాల నిర్వాహకులు చురుకుగా ఏర్పాట్లు చేస్తున్నారు.

### అక్రమార్కులను వదిలి పేదల ఇండ్లు కూల్చడం సరికాదు

**-ఆలిండియా బ్యాక్‌వర్డ్ పీపుల్ సునామీపార్టీ అధ్యక్షులు భూపాల్‌గౌడ్**



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న భూపాల్‌గౌడ్ తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 30,ప్రభాతవార్త:** అక్రమణలకు పాల్పడిన అగ్రకులాల వారిని వదిలేసి బడుగు బలహీనవర్గాలకు చెందిన వారి ఇండ్లను హైడ్రా కూల్చివేస్తుందని ఆలిండియా పీపుల్స్ సునామీ పార్టీ అధ్యక్షులు భూపాల్‌గౌడ్ అన్నారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోని అన్నిరాష్ట్రా ల్లో అగ్రకులాల వారే నాయకులుగా ఉంటున్నారని పేద ప్రజలపార్టీగా చెప్పుకునే కమ్యూనిస్టు పార్టీల్లో కూడా వారిదే ఆధిపత్యమన్నారు. తెలంగాణలోనూ అప్రజాస్వామిక పాలన నడుస్తుందని హైడ్రా పేరిట హైడ్రామా చేస్తున్నార న్నారు. కబ్జాలు, ఆక్రమణలకు పాల్పడిన అగ్రకులాల వారికి నోటీసులు ఇస్తున్నారని, పైసా, పైసా కూడబెట్టి ఇండ్లు కొన్నుకున్న ఎస్సీ,ఎస్టీ ,బిసిలకు నోటీసులకు ఇవ్వకుండా కూల్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కావున తక్షణ మే కూల్చివేతలను నిలుపుదల చేసి పేదలపక్షాన నిలబ డాలని డిమాండ్ చేశారు.

### పేదలకు అండగా ఉంటాం :ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



లబ్దిదారకులకు ముఖ్యమంత్రి సహాయనిధి పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** నిరుపేదల వైద్య ఖర్చులకుసహకారం అందిస్తున్నామని సికింద్రాబాద్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ పద్మారావు గౌడ్ తెలిపారు. సీ తాఫల్‌మండి డివిజన్ మైలార్‌గడ్డకు చెందిన పెద్దరాజు, దూ ద్‌బావికి చెందిన కావేరి అనారోగ్యంతో ఇబ్బంది పడుతుం డగా వారికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2.75 లక్షల విలు వచేసే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సామలహేమ, ఇత ర నేతలు పాల్గొన్నారు.

**సాయినగర్ డబుల్ ఇండ్లు పూర్తి చేయండి:** పద్మారావు గౌడ్ సికింద్రాబాద్ నియోజకవర్గం లాలాపేట్ సాయినగర్‌లో చేప ట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని, లబ్దిదారులకు సాధ్యమైనంత త్వరగా అం దించాలని ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ అధికారులకు సూచిం చారు. ఈ మేరకు ఓ లేఖను జిల్లా కలెక్టర్‌కు ఆయన పంపా రు. పనుల్లో జాప్యం వల్ల నిరుపేదలైన లబ్దిదారులు అవస్థ లు పడుతున్నారని, త్వరగా పనులు పూర్తి చేసి లబ్దిదారుకు అందించాలని సూచించారు. అలాగే సాయినగర్‌లో సివరేజీ, తాగునీటి వ్యవస్థను కూడా త్వరగా ఏర్పాటు చేయాలని ఆయాశాఖల అధికారులకు సూచించారు.

### నిర్వాహకులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి

**-ఎసిపి సర్దార్‌సింగ్..**

**బేగంపేట, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త):** మహంకాళీ పోలీసుస్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసే దుర్గామా త మండపాల నిర్వాహకులు తప్పకుండా నిబంధనలు పా టించాలని మహంకాళి ఏసీపీ సర్దార్‌సింగ్ అన్నారు. సోమ వారం మహంకాళీ పోలీసు స్టేషన్ ఆవరణలో దుర్గా మాత మండపాల నిర్వాహకులకు, డీజే సౌండ్ యజమానులకు ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో మహంకాళీ ఇన్‌స్పెక్టర్ పరశురాం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగా హనా కార్యక్రమంలో ఏసీపీ ముఖ్య అతిథిగా పాల్గొన్నా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గామాత మండపాల వద్ద నిర్వాహకులు తగిన జాగ్రత్తలు పాటించాల న్నారు. చేపట్టాల్సిన జాగ్రత్తలు,చేయకూడని పనులపై అవ గాహన కల్పించారు.డీజెలకు అనుమతి లేదన్నారు .నిబం ధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## విశ్వంభరుడు డా. సినారె నాకు స్ఫూర్తి : డా. జి.చెన్నకేశవరెడ్డి

**నాంపల్లి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ విద్యవైపు వెళ్లాల్సిన తాను విశ్వంభరుడు డా. సి.నారాయణరెడ్డి కవిత్వం చదివి, కవితాగానం విని ఆ స్ఫూర్తితో తెలుగుభాషా సాహిత్యాలవైపు వచ్చానని ప్రముఖ సాహితీవేత్త డా. జి.చెన్నకేశవరెడ్డి అన్నారు. తెలంగాణ సార స్వత పరిషత్తు నిర్విరామంగా 65ఏళ్లప్రాయం దాటిన ప్రఖ్యాత కవిపండితులు, ప్రముఖుల స్వీయ సాహిత్య జీవిత విశేషాలను ఆవిష్కరింపజేసే ఉపన్యాస పరంపరం పరిణతవాణిలో సోమవారం రాత్రి ప్రముఖ సాహితీవేత్త డా. జి.చెన్నకేశవరెడ్డి తన స్వీయ సాహిత్య, జీవిత విశేషాలను పంచుకున్నారు. ఏడవ తరగతిలో హిందీ కవిత, పియుసి లో తెలుగు కవిత వ్రాశానని చెప్పారు. సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసంలో డా. చెన్నకేశవరెడ్డి గేయసాహిత్యంపై రచించిన గ్రంథం మా త్రా ఛందస్సు గురించిన అవగాహన కలిగిస్తుందన్నారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య స్వాగతో పన్యాసంలో చెన్నకేశవరెడ్డి తెలుగు అకాడమీ, తెలుగు విశ్వ



చెన్నకేశవరెడ్డిని సత్కరిస్తున్న శివారెడ్డి, చెన్నయ్య, సిల్మానాయక్‌లు

విద్యాలయంలో అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. పరిషత్తు ప్రాచ్యకళాశాల ప్రధానాచార్యుడు డా. ఎ.సిల్మా నాయక్ సమావేశకర్తగా వ్యవహరించారు. చివరిగా డా. జి.చెన్నకేశవరెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో ప్రముఖ సాహితీమూర్తులు అమ్మంగి వేణుగోపాల్, టి.గౌరీశంకర్, డా. నందిని సిధారెడ్డి, డా. ఏనుగు నరసింహారెడ్డి, సి.వసుంధరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జెఆర్‌వోలుగా మాకు పదోన్నతులు ఇవ్వండి

**ప్రభుత్వానికి తెలంగాణ రికార్డు అసిస్టెంట్ అసోసియేషన్ విజ్ఞప్తి**

**హైదరాబాద్, సెప్టెంబరు 30,ప్రభాతవార్త:** ఇంటర్ విద్యార్హత కలిగిన వారికి జెఆర్‌వోలుగా పదోన్నతి కల్పించాలని తెలంగాణ రికార్డు అసిస్టెంట్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరింది. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసి యేషన్ అధ్యక్షులు దాసరి వీరన్న, ప్రధాన కార్యదర్శి లక్ష్మళ్ల నర్సిహ్మా మౌర్య మాట్లాడుతూ ..వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సిఎం గా ఉన్న సమయంలో పదోతరగతి అర్హతతో రెవెన్యూ శాఖలో విఆర్‌ఏలుగా పనిచేస్తున్న తమకు విఆర్‌వోగా పదో న్నతి కల్పించారన్నారు. ఇటీవల కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం రెవెన్యూవ్యవస్థ పటిష్ట పరిచేదిశలో పరీక్ష ద్వారా కొత్తవారికి అవకాశం కల్పిస్తామని, డిగ్రీ ఉన్నవారు రాసుకో వచ్చునని ప్రకటన ఇచ్చిందన్నారు. కావున విఆర్‌ఏగా పనిచే సిన పదేళ్ల తమ అనుభవాన్ని, ఇంటర్ విద్యార్హత కలిగిన



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడతున్న దాసరి వీరన్న, నర్సింహ్మా మౌర్య తదితరులు

వారికి జెఆర్‌వోలుగా అవకాశం కల్పించాలన్నారు. అలాగే 2014 నుంచి నేటి వరకు చనిపోయి విఆర్‌ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.విజయ్‌కుమార్, ఉపాధ్యక్షులు తాళ్లపల్లి జయరాజ్, కావలి సత్యనారాయణ, సాగే ఓంకార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాచకొండ నాగలక్ష్మీ, ఆరుట్ల బాలయ్య, ఆడ్ల మల్లయ్యలతోపాటు వివిధ జిల్లాల నుంచి రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### కాలుష్యనియంత్రణ మండలిలో 'అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం

**హైదరాబాద్ సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి(టిజిపిసిబి) ఆధ్వర్యంలో ఓజోన్ పొర రక్షణ ప్రాముఖ్యత గురించి విద్యార్థులలో అవగాహన పెంచే లక్ష్యంతో వక్తృత్వ పోటీలను నిర్వహించారు. మండలి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణలోని వివిధ కళాశాలల నుంచి వందమంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను, శక్తివంతమైన ప్రసంగాల ద్వారా ఓజోన్ పొర గురించిన పరిజ్ఞానాన్ని ప్రదర్శించారు. 'మాంట్‌రియల్ ప్రోటోకాల్ అడ్వాన్సింగ్ క్లైమేట్ యాక్షన్స్', మానవ ఆరో గ్యం, పర్యావరణాన్ని రక్షించడంలో ఓజోన్ పొర పోషిస్తు న్న పాత్రను ప్రస్తావించారు. ఓజోన్ క్షీణతపై విద్యార్థులు తమ ఆలోచనలను వ్యక్తీకరించడానికి, దాని పరిరక్షణ కోసం వారి వినూత్న ఆలోచనలను పంచుకోవడానికి పోటీ ఒక వేదిక అందించింది. బోర్డు సభ్యుడు ఎం.జయదేవ్, బోర్డు సభ్యురాలు, జెఎన్‌టియు, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ ప్రొఫె సర్ విజయలక్ష్మి మాట్లాడుతూ రూఫ్‌టాప్, సోలార్ ప్యా



ప్రసంగిస్తున్న తెలంగాణ కాలుష్యనియంత్రణ మండలి సభ్యుడు ఎం.జయదేవ్

నళ్ళ ఏర్పాటు, హర్‌ఘర్ సూర్యఘర్ ప్రభుత్వ అమలు, భారీ ప్లాంటేషన్ డ్రైవ్, పచ్చదనం పెంపుదల, ప్రజారవాణా వినియోగం, ఏసీని తగ్గించడం వంటి ఆవశ్యకతను వివరిం చారు. ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ ఫర్ ఎన్విరా న్మెంటల్ కన్సర్వేషన్ అండ్ అడ్వకేసీ రిసోర్స్ పర్సన్ జె.పద్మ, మండలి సీనియర్ సోషల్ సైంటిస్ట్ డబ్ల్యు జి.ప్రసన్నకుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలి

**నిజాంపేట్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త** తెలంగాణలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకి ఇళ్ల స్థలాలు కేటాయించడంలో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలని టియుడబ్ల్యుజేహెచ్ 143 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతి సాగర్ కోరారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ జర్నలిస్టుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నగరంతో పాటు ఇతర జిల్లాల గ్రామీణ విలేకరుల ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం స్పందించి విధానపరమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయం లో సంబంధిత శాఖమంత్రి రాష్ట్రంలోని యూనియన్ నేతలతో సంప్రదింపులు జరిపి ఒక రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేసుకుని ముందుకు సాగితే బాగుంటుందని, ఆ దిశగా చర్యలు మొదలుపెట్టాలని కోరారు.

ఈ మధ్యకాలంలో జర్నలిస్టులపై పలుచోట్ల దాడులు జరుగుతున్నాయని వాటిని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం తీవ్రంగా ఖండిస్తుందని, ఈ విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకొని అటాక్స్ కమిటీలను పునరుద్దరించాలని కోరారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ జర్నలిస్టులకు దుండిగల్‌లోనే ఇళ్ల స్థలాలను కేటాయించే దిశగా ప్రభుత్వంపూ తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ ఒత్తిడి తీసుకొస్తుందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నిధులతో సూరారం లోని ప్రెస్ క్లబ్ భవన నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేసి జర్నలిస్టులకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు సుధీర్ మంకాల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మేడ్చల్ జిల్లా నాయకులు కొలిపాక వెంకట్, సుగ్రీవుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివాజీ, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, సీనియర్ జర్నలిస్టులు శ్రీనివాస్, నర్సింలు, పత్తి మాధవ్, శ్రీగిరి శ్రీనివాసన, ఎర్రోళ్ళబాబు, సురేష్‌గౌడ్, శోభన, కళ్యా ణ్, బాన్స్వాడ వెంకటేష్, జుట్టు సాయి, అనంతరావు, క్రిష్ణ పంతులు, రవీందర్‌రెడ్డి, రాజిరెడ్డి, గణేష్ రెడ్డి, ఉద య్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

### పదవి విరమణ పొందిన ఉద్యోగుల సేవలు చిరస్మరణీయం

**- తెలంగాణ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్**

**చిక్కడపల్లి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** పదవి విరమణ పొందిన ఉద్యోగుల సేవలు చిరస్మరణీయమని తెలంగాణ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ అన్నారు. సోమ వారం అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయంలో ఉద్యోగ సంఘం నాయకుడు మదన్మోహన్ పదవీ విరమణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సంస్థ పర్సన్ ఇంచార్జ్ కదివరణ్, కార్యదర్శి పి.పద్మజ, గ్రంథాలయ సంస్థ పూర్వ చైర్మన్ ప్రసన్న, గ్రంథాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శు లు చాగంటి అయోధ్య, బొల్లం మహేందర్, ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి, వెంకటేశ్ యాదవ్, వెంకటేశ్వరరెడ్డి, అవినాష్, సుకేష్, వరప్రసాద్, నరేందర్, మహేష్, హరిబాబు, శ్రీనివా స్, శంకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. మదన్మోహన్ గ్రంథాలయానికి చేసిన సేవలను కొనియాడారు.

### తెలుగు సంస్కృతి, చరిత్ర, జాతి పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**-విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ భవానీప్రసాద్**

**చిక్కడపల్లి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** తెలుగు సంస్కృతి, తెలుగు చరిత్ర, తెలుగు జాతి పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని విశ్రాంత న్యాయ మూర్తి జస్టిస్ భవానీప్రసాద్ అన్నారు.సోమవారం రాత్రి అభినందన, త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో పద్మభూషణ్ డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ లోని కళాసుబ్బారావు కళావేదికలో సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 'అభినందన- అక్కినేని రంగస్థల పురస్కారాలు' ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. నిర్వాహక సంస్థ అధినేత్రి డాక్టర్ ఇ.భవానీ ఆధ్వ ర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జస్టిస్ భవానీ ప్రసాద్ హాజరై పురస్కారాలను ప్రదానం చేసి ప్రసంగించారు. తెలుగు భాషకు, సంస్కృతికి ఆశించినంత ప్రోత్సాహం లభిం చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంగమం ఫౌండేషన్ అధినేత, ప్రముఖ సినీ చరిత్రకారులు సంజయ్‌కిషోర్ తదితరులు పాల్గొన్నారు. సినీరంగస్థలనటులు సుబ్బారాయశర్మ, రంగస్థలనటులు మల్లాది భాస్కరరావు, నటులు, కార్యకర్త లంకా లక్ష్మినారాయణలకు పురస్కారాలను అందించి గౌరవించారు. జస్టిస్ భవానీప్రసాద్ మాట్లాడుతూ ఈ సందర్భంగా మల్లాది భాస్కర్ బృందంచే 'హాస్యగుళికలు', అభి నందన సభ్యులచే లలిత గీత విభావరి అందరిని అలరించింది.

### ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : మహేశ్వర్‌రెడ్డి



సిఎం.ఆర్.ఎఫ్.చెక్కును అందజేస్తున్న జక్కుల మహేశ్వర్ రెడ్డి తదితరులు

**కంటోన్మెంట్,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించేందుకు ఎమ్మెల్యేలు మర్రి రాజశేఖర్ రెడ్డి, సి.హెచ్.మల్లారెడ్డిల కోటా కింద నలుగురికి మంజూరైన సిఎం.ఆర్.ఎఫ్.చెకు ్కలను సోమ వారం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. 1వ వార్డు లోని చిన్న తోకట్టకు ఉచెందిన పి.నరి ్సంహాకు రూ.42 వేలు, ఆర్.జహింద్‌కు రూ.7 వేలు, పెద్ద తోకట్టకు చెందిన అంజనేయులుకు రూ.19 వేలు, కంసరి బజార్‌కు చెందిన ఏ.శారధకు 85 వేలు మంజూరైన సిఎం.ఆర్. ఎఫ్. చెక్కులను మహేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చంద్రమోహన్, శ్రీనివాస్, దీపారెడ్డి, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

### పంజగుట్టలో పేకాట రాయుళ్ళు అరెస్ట్..

**పంజగుట్ట, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** పంజగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి కేసునమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోలీసు స్టేషన్ పరిధిలో పేకాట శిబరం నిర్వహిస్తున్నారని పోలీసులకు విశ్వసనీయ సమా చారం అందింది. వెంటనే పోలీసులు దాడి చేయగా ఐదు గురు వ్యక్తులు పేకాట ఆడుతూ పోలీసులకు పట్టుబడ్డారు. పోలీసులు వారిని అరెస్ట్ చేసి వారివద్ద నుండి నగదు, పేకలు, సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. కేసును పంజగుట్ట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## గోడ ప్రమాదంలో నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలి : ఎమ్మెల్యే తలసాని



ఓల్డ్ జైలు ఖాన గోడ ప్రమాదంలో నష్టపోయిన బాధితులకు కుట్టు మిషన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

**అడ్డగుట్ట,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** ఓల్డ్ జైలు ఖాన గోడ ప్రమాదంలో నష్టపోయిన బాధితులకు అండగా ఉంటానని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సోమవారం మోండా డివిజన్‌లోని ఓల్డ్ జైలు ఖాన వద్ద జరిగిన గోడ ప్రమాదంలో నష్టపోయిన మేరు సంఘం బాధితులను ఆయన పరామర్శించి టైలరింగ్ వృత్తిలో జీవనం కొనసాగిస్తున్న వారి కుటుంబాలకు చేయూత నందిస్తూ కుట్టు మిషన్లు అందజేయడంతో పాటు ఆర్థిక సహాయాన్ని అందజేశామన్నారు. అదే విధంగా నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కూలిపోయిన షాప్‌ల స్థానంలో నూతన షాప్‌లను ప్రభుత్వమే నిర్మించి వారికి పునరవాసం కల్పించి బాధిత కుటుంబాలకు ఆధుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ ఆకులరూప, బిఆర్ఎస్ నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, నాగులు, వెంకటేశన్ రాజు,కృష్ణ, హన్మంత్ రావ్,రవిందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే తలసానికి ఆహ్వానపత్రికను అందజేసిన కట్టమైసమ్మ ఆలయ ఈఓ..**

దేవీ నవరాత్రి ఉత్సవాలకు హాజరు కావాలని కోరుతూ అమీర్‌పేట్ లోని కనకదుర్గమ్మ దేవాలయం ఎస్.ఆర్.టీ., వినాయక దేవాలయం, బేగంపేట కట్టమైసమ్మ దేవాలయ ఆలయాల ఈఓలు సోమవారం సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈఓలు అంబుజా, నరేందర్ రెడ్డి, మాజీ కార్పోరేటర్ శేషుకుమారి, మల్లికార్జున్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## వెస్ట్‌మారేడ్‌పల్లిలో ఉచిత వైద్య శిబిరం

**కంటోన్మెంట్,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** జిహెచ్ఎంసి పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న సిబ్బందికి ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. సోమవారం అడ్డగుట్ట ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో మారేడ్‌పల్లిలోని మల్టీపర్పస్ పంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. వైద్యపరీక్షలు చేయించుకున్న సిబ్బందికి ఉచితంగా ముందులు పంపిణీ చేశారు.

## విద్యార్థులు క్రీడా రంగాల్లో ప్రతిభకబర్చాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్



బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్‌లో గిరిజన ఆశ్రమ జోనల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్, సిఈఓ మధుకర్ నాయక్ తదితరులు

**కంటోన్మెంట్,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగాల్లో ప్రతిభకనబర్చాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. సోమవారం బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్‌లో గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న బాలబాలికలకు నిర్వహించిన వాలీబాల్,ఖోఖో జోనల్ స్థాయి పోటీలను కంటోన్మెంట్ బోర్డు సిఈఓ డి.మధుకర్ నాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఏఎస్, ఐపిఎస్ వంటి స్థాయిలో ఎదగాలన్నారు. క్రీడల అభివృద్ధికి సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధులు కెటాయించారన్నారు. విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు శానిటరీ సూపరిండెంట్ ఎం.దేవేందర్, బిఆర్ఎస్ నాయకులు ముప్పిడి మధుకర్ పాల్గొన్నారు.

## విశ్వగురు వరల్డ్ రికార్డ్ సాధన..




చిత్రకారులను అభినందిస్తున్న ఈటెల రాజేందర్

**నిజాంపేట్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

సద్గురు ది స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో 125 మంది కళాకారులు 108 నిమిషాల్లో 125 విభిన్న గణేష్ పెయింటింగ్‌లను కాన్వాస్‌పై చిత్రించి విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ సాధించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ విచ్చేసి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులను ప్రోత్సహిస్తే ఇటువంటి అద్భుతాలెన్నో చేస్తారని, వారికి ఈ రకంగా అవకాశాలు కల్పిస్తున్న సద్గురు ది స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ వ్యవస్థాపకులు డా.సత్యవోలు రాంబాబు, సత్యవోలు పూజిత వారి టీమ్‌ను అభినందించారు. చిన్నారులు, చిత్రకారులు గీసిన చిత్రాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని అభినందించారు. సోమవారం బాచుపల్లి విఆర్ఎస్ విజ్ఞాన జ్యోతి పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.ఆర్.ఎస్.రాజు, ఆనంద్ చెక్కిళ్ల, కె.వేణుగోపాల్, వల్లూరిపల్లిన్ల రమణ, కొడాలి విజయరాణి, డాక్టర్ పి.కిషోర్ కుమార్, చిత్రకారులు శేషబ్రహ్మం, కృష్ణాది శేషు, రవిచరణ్, డాక్టర్ మార్కొండేయులు, దేవరపల్లి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు స్వశక్తితో ఎదిగేలా ఏర్పాట్లు చేసుకోవాలి



వెంగళరావునగర్‌లో డ్వాక్రా గ్రూపు మహిళల సమావేశంలో పాల్గొన్న కార్పోరేటర్ దేదివ్య విజయ్‌కుమమార్

**యూసుఫ్‌గూడ, సెప్టెంబర్30, ప్రభాతవార్త :** మహిళలు స్వశక్తితో ఎదిగే విధంగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని వెంగళరావునగర్ కార్పోరేటర్ దేదిప్యవిజయ్‌కుమార్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని డ్వాక్రా గ్రూపు మహిళలతో ఏర్పాటైన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా కొత్త గ్రూపులను ఏర్పాటు చేసుకుని ప్రభుత్వం నుంచి అందే ప్రతి పథకాలను పొందే విధంగా చూడాలన్నారు. అదేవిధంగా గ్రూపులలో ఏవైనా అవకతవకలు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి అధికారులు వారధిగా నిలవాలి



బోరబండ సైట్ 5 సంక్షేమ సంఘం అధ్యక్షులుగా మొగల్ అజాజ్ బేగ్ ఏకగ్రీవం కావడంతో అభినందిస్తున్న కార్పోరేటర్ బాబాఫసియుద్దీన్.

**యూసుఫ్‌గూడ, సెప్టెంబర్30, ప్రభాతవార్త :** బస్తీల కాలనీల సంక్షేమ సంఘాలు ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులకు ప్రజలకు వారధిగా నిలవాలని గ్రేటర్ మాజీ ఉపమేయర్ బోరబండ కార్పోరేటర్ బాబాఫసియుద్దీన్ అన్నారు. సోమవారం బోరబండ ఎన్ఆర్ఆర్‌పురం సైట్ 4,5 సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులు కమిటి ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో వారిని ఆయన పూల మాలలతో శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల్లో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి తన వంతు కృషిచేస్తానన్నారు. ఈసందర్భంగా నూతన కమిటిని ప్రకటించారు. చైర్మన్‌గా షేక్ షంషీర్ భాయ్, వైస్ చైర్మన్‌గా మహ్మద్ షరీఫుదుద్దీన్, అధ్యక్షులు మొగల్ అజాజ్‌బేగ్, ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ కౌసర్, చీఫ్ అడ్వైసర్‌గా సయ్యద్ కాదర్ సాబ్, అడ్వైసర్‌గా మహ్మద్ మోయిద్ భాయ్, నిసార్ సాహెబ్, మహ్మద్‌బాయ్, మజీద్‌భాయ్, అన్వర్ బాయ్, షేక్ సాబేర్, గులామ్ మోయిన్, శంకర్‌యాదవ్, ఉపాధ్యక్షులుగా సయ్యద్ అబ్దుల్ రవూఫ్, వర్కింగ్ ప్రసిడెంటుగా జావేద్ భాయ్, యాక్టింగ్ ప్రసిడెంటుగా అకీల్ భాయ్,, వసుద్దీన్, స్పోర్ట్స్ సెక్రటరీ యూసుఫుద్దీన్ సాహెబ్,యూత్ లీడర్లు ఆలీభాయ్, మహ్మద్ అబ్దుల్లా, మహ్మద్ సాజీద్, పర్వాజ్, సయ్యద్‌అబ్బు, షఫీ భాయ్, మహ్మద్ మజీద్, అబ్దుల్ రహ్మాన్, తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీలో యువతకు తగిన గుర్తింపు ఉంటుంది : కార్పోరేటర్.

యువత అన్ని రంగాలలో రానించే విధంగా ప్రభుత్వం తరపున వారికి అన్ని విధాల తగిన ప్రోత్సాహం ఉంటుందని బోరబండ కార్పోరేటర్ బాబాఫసియుద్దీన్ అన్నారు. బోరబండ మధురానగర్‌లో జరిగిన యూత్ కమిటి సమావేశంలో బాబాఫసియుద్దీన్ పాల్గొన్నారు. ఈసందర్భంగా మధురానగర్ అధ్యక్షులు చెట్టి దేవేందర్, సిసిటివి కెమెరాల ఏర్పాటుకోసం రూ.20వేల చెక్కును పోలీస్‌శాఖ అధికారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు అశోక్, వీరయ్య, ప్రతాప్, శంకర్, ఆంజనేయులు గౌడ్, ముత్యాల మహేష్, జావేద్, జహంగీర్, బోరబండ పోలీస్ డిఐ భూపాల్ గౌడ్, ఎస్సై నాగూల్‌మీరా, తదితరులు పాల్గొన్నారు.

### నాణ్యతలేని ప్లాస్టిక్ వాడకం నిషేధించండి : రవీందర్ ముదిరాజ్




జోనల్ కమీషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కోల రవీంరద్ ముదిరాజ్

**జీడిమెట్ల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

హోటల్స్, ఫంక్షన్స్, దేవస్థానాలు, క్యాటరింగ్ సెంటర్లు, రైతుబజార్లలో ప్లాస్టిక్‌ను నివారించాలని సోమవారం పర్యావరణ ప్రేమికుడు కోల రవీంరద్ ముదిరాజ్ పందిరి యాదిగిరి, వాగుల రామారావు, ఆంజనేయులతో కలిసి డిప్యూటీ కమీషనర్‌లకు, కూకట్‌పల్లి జోనల్ కమీషనర్ అపూర్వ చౌహాన్‌కు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా కోల రవీంరద్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్లాస్టిక్‌ను నిషేధించాలని ఎన్నో సార్లు వినతిపత్రం ఇవ్వడం జరిగింది, కానీ ఎటువంటి చలనం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకుని హోటల్స్, ఫంక్షన్స్, దేవస్థానాలు, క్యాటరింగ్ సెంటర్లు, రైతుబజార్లలో ప్లాస్టిక్‌ను నివారించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో అక్టోబర్ చివరి వారంలో ఏదైనా దేవస్థానం వద్ద గానీ ఫంక్షన్ హాల్ వద్ద గానీ నిరసన దీక్ష చేపడతామని తెలియజేశారు.

### సంక్లిష్ట కాలేయ శస్త్రచికిత్స విజయవంతం

**మెహిదీపట్నం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** ఆలివ్ హాస్పిటల్ యొక్క సిర్జకల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ బృందం ఆధ్వర్యంలో సంక్లిష్ట కాలేయ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ రాధాకృష్ణన్ తెలిపారు. సోమవారం నానల్‌నగర్‌లోని ఆలివ్ ఆస్పిటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ రాధాకృష్ణన్ శస్త్రచికిత్స వివరాలను వెల్లడించారు. ఫోకల్ నోడ్యులర్ హైపర్‌ప్లాసియా వర్సెస్ ఫైబ్రోలామైల్లార్ వేరియంట్ ఆఫ్ హెపాటో సెల్యులార్ కార్సినోమా మరియు పిత్తాశయ రాళ్లతో బాధపడుతున్న 26 వయస్సుగల రోగి కొద్ది రోజుల క్రితం మా హాస్పిటల్‌లో చేరడం జరిగిందన్నారు. రోగికి అవసరమైన పరీక్షలు నిర్వహించిన అనంతరం గ్యాస్ట్రో ఎంటరాలజీస్ట్ రోగాన్ని ధృవీకరించి శస్త్ర చికిత్సకు సిఫార్సు చేశామన్నారు. హాస్పిటల్‌లో అత్యంత అనుభవైజ్ఞులైన సర్జన్లు మరియు అనస్థిషియాలజిస్టుల బృందం ఉండడంతోనే ఎడమ లాటర్ సెగ్మెంటెక్టమీ, కోలిసిస్టెక్టమీ విధానాన్ని నిర్వహించి శస్త్ర చికిత్సను విజయంతంగా పూర్తి చేయడం జరిగిందని, శస్త్ర చికిత్స క్లిష్టమైనది అయినప్పటికి, విజయవంతంగా నిర్వహించడం వలన రోగి బాగా కోలుకుంటున్నాడని తెలిపారు. ఈ విజయవంతమైన శస్త్ర చికిత్స మా అంకితభావం గల వైద్య బృందం యొక్క నైపుణ్యానికి మరియు హాస్పిటల్‌లో గల అత్యాధునిక సాంకేతిక పరికరాలకు, సౌకర్యాలకు నిదర్శనమన్నారు. అంతే కాకుండ రోగులకు అత్యున్నత నాణ్యత గల సంరక్షణను అందించడానికి మరిము వారి ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడానిక కట్టుబడి ఉన్నామన్నారు.

### గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీని స్థానికులతో ఏర్పాటు చేయాలని వినతి



టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్‌కు వినతి పత్రం అందిస్తున్న జగన్‌గౌడ్.

**మెహిదీపట్నం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ పాలకమండలిని స్థానికులతో ఏర్పాటు చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ కార్వాన్ డివిజన్ అధ్యక్షులు జగన్‌గౌడ్ సోమవారం టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్‌ను గాంధీభవన్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నామినేటెడ్ పోస్టులలో స్థానికులైన హైదరాబాద్ వాసులకు కాకుండా స్థానికేతరులైన రంగారెడ్డి జిల్లా వాసులకు గతంలో అవకాశం కల్పిస్తుండడం దురదృష్ట కరమన్నారు. పాత పద్దతినే కొనసాగించాలని రంగారెడ్డి జిల్లా వాసులు పట్టుపట్టడంతో హైదరాబాద్ లోని ఎంతో మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను అన్యాయం జరుగుతుందన్నారు. ఏడు రెవెన్యూ మండలాల పరిధిలోని వారికే మార్కెట్ కమిటీలో అవకాశం కల్పించాలని మార్కెట్ నిబంధనలు ఉన్నా వాటిని తుంగలో తొక్కి రంగారెడ్డి జిల్లా వాసులకు ఇవ్వడం దారునమన్నారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా కాంగ్రెస్ పార్టీ జెండాలను మోస్తూ ఎంతో మంది నాయకులు, కార్యకర్తలు నగరంలో ఉన్నారని, వారికి నామినేటెడ్ పోస్టులు ఇచ్చి ప్రోత్సహించాలని కోరారు.

### సంపూర్ణ ఆయురారోగ్యాలతో జీవించాలి -నిమ్స్ డైరక్టర్ బీరప్ప..

**పంజగుట్ట, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త):** పదవీ విరమణ అనంతరం ప్రశాంత జీవన విధానంతో, ఆయురారోగ్యాలతో జీవితం కొనసాగించాలని, మీ అనుభవం కుటుంబ ఉన్నతికి ఎంతగానో ఉపయోగపడుతుందని నిమ్స్ డైరక్టర్ నగరి బీరప్ప అన్నారు. సోమవారం నిమ్స్ లెర్నింగ్ సెంటర్‌లో పదవీ విరమణ చేసిన ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిమ్స్ ఆసుపత్రిలో వారు రోగులను చేసిన సేవలను గుర్తుచేస్తూ కొనియాడారు. పదవీ విరమణ పొందుతున్న వారిలో డేటాబేస్ అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ ఫణికుమార్,టెక్నికల్ ఆఫీసర్ రేష్మశెట్టి,సీనియర్ సెక్రటేరియల్ అసిస్టంట్ యాదయ్య,తిరుపతిరెడ్డి, శ్రీనివాసరావు తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ డాక్టర్ శాంతివీర్,వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొని పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగులను ఘనంగా సన్మానించారు.

### ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానంలో అలంకరణ విశేషాలు

**సంజీవరెడ్డి నగర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

దసరా నవరాత్రుల సందర్భంగా ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం బల్కంపేట్ నందు ఈ నెల 3వ తేదీ నుండి 12వ తేదీ వరకు దేవిశరన్నవరాత్రోత్సవములు అత్యంత వైభవంగా నిర్వహించబడతాయని ఈఓ కృష్ణ, ఆలయ చైర్మన్ సాయిబాబా గౌడ్ తెలిపారు. 3న శ్రీ బాల త్రిపుర సుందరీదేవి అలంకారము, 4న శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకారము, 5న శ్రీ రాజరాజేశ్వరిదేవి అలంకారము, 6న శ్రీ గాయత్రీదేవి అలంకారము, 7న శ్రీ అన్నపూర్ణదేవి అలంకారము, 8న శ్రీ మంగళగౌరిదేవి అలంకారము, 9న శ్రీ సరస్వతీదేవి అలంకారము, 10న శ్రీ దుర్గాదేవి అలంకారము, 11న శ్రీ మహిషాసుర మర్ధినీ దేవి అలంకారము, 12న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి అలంకారములతో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పై విశేష అలంకారములలో పాల్గొని అమ్మవారి క్రుపకు పాత్రులు కావలిసిందిగా తెలియజేశారు.

### కంటోన్మెంట్ డిపోలో నలుగురు పదవీ విరమణ

**కంటోన్మెంట్,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ డిపోలో ఏడిసిగా పనిచేసిన ఎం.సదానంద్, డ్రైవర్లు వెంకటయ్య, ఈశ్వర్, కండక్టర్ పి.రమేష్‌లు సోమవారం పదవీ విరమణ చేశారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులను డిపో డి.సుధాకర్ రావ్, అసిస్టెంట్ మనేజర్ శ్రీపతి క్రిష్ణ,కంట్రోలర్లు బి.మల్లయ్య, ముత్యాలు, శ్రీనివాస్, కార్మిక నాయకులు సి.హెచ్. సంజీవ్ రెడ్డి, చక్రవర్తి, రాజిరెడ్డి, నాగేశ్ పటేల్‌లు పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

### దసరాకు ప్రత్యేక బస్సులు : ఈడి వినోద్‌కుమార్

**కంటోన్మెంట్,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ నుంచి విజయవాడ,బెంగుళూర్, కరీంనగర్, నిజామాబాద్ మార్గాలకు ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్‌లను ఏర్పాటు చేసినట్లు గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. టీజిఎస్ ఆర్టీసి ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు దసరా పండుగకు అక్టోబర్ 1 నుంచి 15వ తేదీ వరకు హైదరాబాద్ నుంచి 6 వేల ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## వర్గీకరణ-క్రీమిలేయర్‌కు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని నిర్మింస్తాం



సదస్సులో ప్రసంగిస్తున్న వడ్లమూరి కృష్ణస్వరూప్

**సైఫాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ-క్రిమిలేయర్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని నిర్వహిస్తామని ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఛైర్మన్, దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పుపై దళితులను చైతన్యవంతం చేసి నవంబరు మాసంలో భారీ స్థాయిలో బహిరంగ సభను నిర్వహిస్తామని చెప్పారు. వర్గీకరణ-క్రిమిలేయర్‌కు వ్యతిరేకంగా సమితి ఆధ్వర్యంలో సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీని రద్దు చేయాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు రెండు లక్షల కోట్లు దుర్వినియోగం జరిగాయని, ఎస్సీ రిజర్వేషన్‌లను 15 శాతం నుంచి 30 శాతంకు పెంచాలని, ఎస్టీ రిజర్వేషన్‌ల ఏడున్నర శాతం నుంచి 15 పెంచాలని, అలాగే ఎస్సీ, ఎస్టీల ఆర్థిక, సామాజిక, ఉపాధి, అభివృద్ధిపైన కమిటీలు వేసి విచారణ జరిపించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఓట్ల కోసం వర్గీకరణ పేరుతో దళితులు, ఆదివాసీల మధ్య చిచ్చు పెట్టరాదని, వర్గీకరణ-క్రిమిలేయర్‌ను రద్దు చేసేంతవరకు ఉద్యమిస్తామని వడ్లమూరి హెచ్చరించారు. ఈ సదస్సులో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డా.వి.ఎల్.రాజు, రాష్ట్ర అధ్యక్షుడు జె.ఎన్.రావు, పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల శ్రీకాంత్‌నేతకాని, ఎస్సీ, ఎస్టీ అడ్వకేట్స్ ఫోరం నాయకుడు పి.రాజలింగం, పార్టీ నాయకులు చాంద్‌పాషా, రాగిరాజేష్ ముదిరాజ్, బీరం సతీష్‌కుమార్, ఏపి ప్రధాన కార్యదర్శి షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

## మనసున్న మనిషి నుండే మంచి కవిత్వం

**-కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారగ్రహీత ఆచార్య ఎన్.గోపి**



లోపలివాన కవితాసంపుటిని ఆవిష్కరిస్తున్న గోపి, రఘు, వంశీధర్, రఘురామ్ తదితర అతిథులు

**రవీంద్రభారతి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** ఎంతగొప్ప రచయిత అయినా మంచి మనిషి కావడం చాలా ముఖ్యమని, మంచి మనసున్న మనిషి నుండే మంచి కవిత్వమొస్తుందని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారగ్రహీత, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు ఆచార్య ఎన్.గోపి అన్నారు. కవిత్వం తనను విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడ్ని చేసిందన్నారు. ధనవంతుడికి డబ్బు శక్తి ఉండొచ్చుకానీ సాహిత్యంతో సంబంధం వల్ల రచయితకు బోలెడంత గౌరవం లభిస్తుందన్నారు. సరస్వతీదేవి శక్తి అపారమన్నారు. నిర్వచనం ప్రకారం రసాత్మకమైన వాక్యం, కమనీయ ప్రతిపార్థక శబ్ధం అంటే కమనీయమైన అర్థాన్ని చెప్పేదీ కవిత్వమన్నారు. వృత్తిరీత్యా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా తలమునకలవుతున్నా ప్రవృత్తిరీత్య గొప్పకవిగా వంశీధర్ యువరచయితగా ప్రశంసనీయుడన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో జరిగిన గ్రంథావిష్కరణ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆచార్య ఎన్.గోపి విశిష్ట అతిథులు డా. ఎస్.రఘు, డా. గిన్నారపు ఆదినారాయణ, కిన్నెర సంస్థ కార్యదర్శి మద్దాళి రఘురామ్, రచయిత కుడికాల వంశీధర్, కాంచనపల్లి గోవర్ధన్‌రాజు తదితరులతో కలిసి లోపలివాన కవితా సంపుటిని ఆవిష్కరించి రచయిత వంశీధర్‌ను ఎంతగానో అభినందించి ఘనంగా సన్మానించారు. అనంతరం సికిందరాబాద్ పీజి కళాశాల తెలుగు అధ్యాపకుడు డా. గిన్నారపు ఆదినారాయణ గ్రంథ సమాలోచన కావించారు.

## 2025-26'లో పండుగల తేదీలను నిర్ణయించిన శ్వాస్



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణమాచార్య సిద్ధాంతి

**సైఫాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** సనాతన ధర్మ వ్యాప్తికై, సమాజ శ్రేయస్సు దృష్ట్యా పండుగల తేదీలపైన, విశేష పర్వదినాల తేదీలపైన సామాన్య ప్రజానీకం ఏలాంటి గందగోళంకు గురికాకుండా ఉండేందుకు రాబోయే 'విశ్వావసు నామ సంవత్సరం-2025-26'లో పండుగల తేదీలను నిర్ణయించడం జరిగిందని శ్రీ వైష్ణవ ఆగమ సంప్రదాయ సేవా సమితి (శ్వాస్) ప్రకటించింది. ఈ మేరకు శ్వాస్ ఆధ్వర్యంలో శ్రీమదుభయ వేదాంతాచార్య పీఠ ఆస్థాన సిద్ధాంతులు శ్రీమాన్, సంపత్కుమార కృష్ణామాచార్య సిద్ధాంతి (జనగాం) నేతృత్వంలో శ్వాస్-విశ్వావసు నామ పంచాంగ సిద్ధాంత నిర్ణాయక సభ ఇటీవల పద్మభూషణ్ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామి సమక్షంలో జరిగిందని శ్వాస్ ప్రతినిధులు తెలిపారు. సోమవారం ఎస్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కృష్ణమాచార్య సిద్ధాంతి, శ్వాస్ అధ్యక్షుడు యాదగిరిస్వామి, కార్యవర్గ సభ్యులు వెంకటకిషోర్, సౌమిత్ర శ్రీధర్‌స్వామి, వరదస్వామి, వేణుస్వామి, ఆచార్య ఆత్రేయ, గోవర్ధనం, వెంకటరమణాచార్య మాట్లాడుతూ సభలో 76 మంది తెలుగు రాష్ట్రాల ప్రముఖ దివ్య క్షేత్రాల ఆస్థాన సిద్ధాంతులు, వివిధ పీఠాల అస్థాన సిద్ధాంతులు, ఇతర ప్రముఖ సిద్ధాంతులు పాల్గొన్నారని తెలిపారు. శ్వాస్ నిర్ణయించిన పండగల తేదీలను కేంద్ర ప్రభుత్వానికి, ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు పంపడం జరుగుతుందన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాలి : సిఆర్‌పిఎఫ్ డిమాండ్

**కంటోన్మెంట్,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంలో, నాణ్యమైన విద్యను అందించడంలో ప్రభుత్వం విఫలమైందని బాలలహక్కు ల పరిరక్షణ వేధిక జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మి నారాయణ ఆరోపించారు. సోమవారం అడ్డగుట్టలోని పి.జె. ఆర్.భవన్‌లో ఏర్పాటు చేసిన తల్లుల సంఘం బాలలహక్కు ల పరిరక్షణ వేధిక సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. మారేడ్‌పల్లి మండలంలో బాలకార్మికులు ఉన్నప్పటికి 1098 ఫిర్యాదు కేంద్రానికి సమాచారం అందించిన ఫలితం లేకపోయిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచినీరు, విద్యుత్, ఫర్నీచర్, టాయిలెట్స్ వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపర్చడంతో పాటు నాణ్యమైన విద్యను, నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తల్లుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జి.భాగ్యలక్ష్మి, కో-కన్వీనర్ రమాదేవీ, మండల కన్వీనర్ ప్రవీణ్, జమునా, శోభ, పుష్ప, కాంపల్లి శ్రీనివాస్, చిన్న వీరయ్య, శాంత, స్వరూప, భాగ్య, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

### స్వచ్ఛ శిబిరాన్ని ప్రారంభించిన జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్



**హైదరాబాదు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా సోమవారం శాతవాహన కాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో కూకట్‌పల్లి జోనల్ కమీషనర్ అపూర్వ చౌహాన్ ముఖ్య అతిథిగా విచ్చేసి స్వచ్ఛ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతఊూ స్వచ్ఛ కార్మికులు అందరూ ఆరోగ్య నియమాలు పాటించాలని, అంటు వ్యాధులు ప్రభలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇఎస్ఐ ఆసుపత్రిలను వినియోగించుకోవాలని స్వచ్ఛ కార్మికులు అందరూ 6 నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని బిపి, డయాబెటీస్ ఉన్నట్లయితే మందులు వాడాలని కార్మికులకు సూచించారు. అదేవిధంగా ఎన్ఐఎన్ నుండి విచ్చేసిన డాక్టర్ రాజేందర్ కుమార్, డాక్టర్ ఫెర్నాండెజ్‌లు మాట్లాడుతూ కార్మికులకు వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం ప్రాముఖ్యతను గురించి తెలుపుతూ, స్వచ్ఛ కార్మికులు ఆకు కూరలు, కూరగాయలు, సీజనల్ పండ్లను తీసుకోవాలని దాని ద్వారా పోషకాహార లోపము లేకుండా, వ్యాధుల బారిన పడకుండా ఉంటారని తెలిపారు. పని ఒత్తిడి బారిన పడకుండా యోగా, ధ్యానం లాంటివి పాటించాలని తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసి కృష్ణయ్య, ఈఈ శ్రీనివాసరావు, డిసి ఉదయ్, ఎస్ఎస్ మనోహర్‌రెడ్డి, ఎన్. వినయ్‌కాంత్‌రెడ్డి, డా. గోపిక, డా. శోబియ, డా.అజిత, సుబ్బారావు, చైతన్య, గోపాల్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### సనత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో వృద్ధుడు..

**సంజీవరెడ్డి నగర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త** సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం ఫోటోలో ఉన్న వ్యక్తి సనత్ నగర్ ఏరియాలో రోడ్లపై ఆదివారం ఉదయం నుండి తిరుగుతుండగా సనత్‌నగర్ పోలీసులు అతనని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. ఇతని పేరు దేవరకొండ బొక్క వీరభద్రయ్య అని చెప్పాడు. అడ్రస్స్, ఫోన్ నెంబర్ ఏమి అడిగినా చెప్పలేకపోతున్నాడు. ఇతని వివరాలు తెలిస్తే సనత్‌నగర్ పోలీస్ స్టేషన్‌కి ఫోన్ చేసి తెలియజేయాలని ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. ఫోన్ నంబర్ ఎస్‌హెచ్ఓ 94 90617132, పోలీస్ స్టేషన్ నంబర్ 8331013246


**తెలంగాణ ప్రభుత్వం**
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ**
పటాన్‌చెరు & రామచంద్రాపురం సర్కిల్-22, శేరిలింగంపల్లి జోన్

టెండర్ ప్రకటన నం.Engg-09/GHMC/PTC-C-22/2024-25, తేది: 30.09.2024
నిట్ నం: పైన పేర్కొన్నది. పని పేరు: 1నం. తాత్కాలిక బతుకమ్మ చెరువుల ఏర్పాట్లు మరియు బ్యారికేడింగ్ ఏర్పాటు. అంచనా మొత్తం/ECV: రూ.21.40 లక్షలు. డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 01.10.2024 ఉ.10.30 గం. బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ, సమయం: 04.10.2024 ఉ.11.00 గం. EE పేరు, చిరునామా: EE, పటాన్‌చెరు సర్కిల్-22, ఫోన్ నం.7995007417. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @https://www.tender.telangana.gov.in పటాన్‌చెరు సర్కిల్-22 వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పటాన్‌చెరు సర్కిల్-22, SLP జోన్, GHMC
DIPR.No.4790-PP/CL/Advt/1/2024-25, తేది: 30.09.2024



**IN THE COURT OF THE HON'BLE II ADDL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT L.B. NAGAR**
**O.S.No. 507 OF 2019**

Between:
**S. Madhavi** ...Petitioner
AND
**K. Laxmi Narasamma & others** ...Defendants

To
**Waheeda Khanam** W/o Mohammed Faheemuddin, aged about: 50 years, Occ: Housewife, R/o H.No.17-1-4/1/2/A, Edi Bazar, Santosh Nagar, Hyderabad.

The above named Petitioner have filed the above suit for **PARITION AND SEPARATE POSSESSION** and the said matter is posted on **28.10.2024** for your appearance. You are therefore hereby directed to appear on the above said date at 10.30 a.m. either in person or through your counsel, failing which the matter will be decided in your absence as proper law.

//BY ORDER OF COURT//
**T. BHASKAR REDDY**
**V. MADHUSUDHAN REDDY**
**Advocates**
Flat No.103, Plot No.49 & 50, Blue Ridge Residency, Nagarjuna Nagar Colony, Mansoorabad, L.B. Nagar, Hyderabad-36,
**Cell: 9848029212**



**బహిరంగ ప్రకటన**

TS, హైదరాబాద్, షాన్ ఇనాయత్ గంజ్ వద్ద ఉన్న 107.5 చ.గజాలు విస్తీర్ణం 89.88 చ.మీటర్లకు సమానమైన కొలత, మునిసిపల్ నం.14-2-190 కలిగిన దాని ఆస్తి యొక్క భాగం అయిన మునిసిపల్ నం. 14-2-190/A/1 కలిగి ఉన్న ఆస్తిని మా క్లైంట్ దాని చట్టబద్ధమైన యజమాని శ్రీ ఖ్వాజా జైన్ ఉల్లా నుండి విలువైన విక్రయ పరిగణనకు కొనుగోలుకు ఉద్దేశిస్తున్నారని ఇందు మూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేస్తూ మరియు ప్రకటన జారీ చేయడమైనది. ఏ వ్యక్తి(లు) అయినా పై ఆస్తులకు సంబంధించి ఏవైనా హక్కు, టైటిల్ లేదా ఆసక్తి కలిగి ఉన్నట్లయితే వారి అభ్యంతరాలను ఈ ప్రచురణ యొక్క తేదీ నుండి 6 రోజులలోపుగా తెలియజేయవలెను. లేదా లేకపోతే మా క్లైంట్ ఇష్టప్రకారం లావాదేవీలు పూర్తి అవుతాయి. తర్వాత వచ్చిన అభ్యంతరాలు ఏవైనా రద్దు అయినట్టుగా పరిగణింపబడతాయి.

**M/S. షాలాక్స్ లా ఫర్మ్**
**G జగదీష్ & అసోసియేట్స్**
**న్యాయవాదులు**
M.No.4-7-155/63/A, పాండు రంగా నగర్, అత్తాపూర్, రాజేంద్రనగర్, రంగారెడ్డి జిల్లా-500048,
సెల్ నం: 08143190324,
ఇ-మెయిల్: shalax9@gmail.com



**PUBLIC NOTICE**

**BEFORE SHRI. NAKUL DEWAN, SR. ADVOCATE. (International Commercial Arbitration as per Hon'ble Supreme Court order dated. 08.07.2024 passed in Arbitration. Petition No. 50 of 2022)**

***Between the Parties:***
**Union Pipes Industry LLC**
Office at ICAD I Mussafah
PO Box 9650, Abu Dhabi - UAE
Through his Power of Attorney
**Mr. Kambhampati Venkata Ravi Mohan,** S/o Kameswara Rao
R/o Flat No.301, Indu Towers, Dayananad Nagar, Malkajgiri, Hyderabad-500047, Telangana.
Email: ravimohan@jurisprime.com
...Claimant/Petitioner

**1. M/s UPI Polymers Pvt. Ltd.**
Through its Authorized Signatory
Regd. Office at Sy. No.2508, Industrial Park, Survepalli Village, Venkatachalam Mandal, SPSR Nellore District, Andhra Pradesh State-524 320.
Email: info@upipolymers.net
CIN: U25200AP2010PTC066639

**2. M/s Akshaya Irrigation Products Private Limited,** Regd. Off: Plot No. 130/131, Phase-II, IDA, Cherlapally, Hyderabad-500051
Email: akshayadrip@gmail.com
CIN: U28990TG1993PTC016592.

**Also at:**
#Door No.3-5-124/3/2, 2nd Floor, Plot No.19, Krishna Nagar Colony, Hyderguda, Attapur, Hyderabad, Telangana State- 500 048
Rep. by its Authorised Signatory
**Mr. J.K. Viswanath Singh**
S/o J.K. Narasimhulu Singh, R/o D.No.11/687, Habibulla Street, Kadapa, Andhra Pradesh State-516001.

**3. MAP Industrial Projects LLP**
Regd Office at A-2, Girisikhara Apartments, 6-3-600/3, Erramanzil, Khairatabad, Hyderabad-500004, Telangana.
Represented by its authorized signatory **Mr. JK Rajesh Singh,** S/o JK Narsimhulu Singh, R/o Flat No 310, Vijaya Hills Apartments, D-Wing A.C Guards, Lakdikapul, Hyderabad-500004, Telangana.
Email: info@upipolymers.net
LLPIN-AAA-6014
...Respondents

Whereas Respondent Nos. 2 and 3 have deliberately evaded the service of notices, you are hereby notified that if you fail to appear and defend the case scheduled for hearing on October 4, 2024, at 5:00 PM, either physically at the International Arbitration and Mediation Centre (IAMC), Hyderabad, located at 21st & 22nd Floor, Vijay Krishna Towers, Financial District, Gachibowli, Nanakramguda, Hyderabad, Telangana 500032, or virtually via the Zoom link: https://us06web.zoom.us/j/2756062406?pwd=wb96joKompJkY501OQIUEQ9jZVZr1E.1&omn=82664045485, the matter will be heard and proceeded with ex-parte in your absence.

**Sd/- PRAVEEN JAIN**
**Advocate**
**Juris Prime Law Services**
#Plot No.33, First Floor, Rao and Raju Colony, Near Lucid Diagnostics, Road No.2, Banjara Hills-500034, Hyderabad, Telangana, India.

## దళితుల హక్కులు, విధులకు భంగం కల్గించరాదు : కమిటి సభ్యులు రాములు



**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 30, ప్రభాత వార్త** : ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలోని అవుశాపూర్ గ్రామంలో సోమవారం పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం జరిగింది. గ్రామంలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాలులో జరిగిన కార్యక్రమానికి హాజరైన ప్రతినిధులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హాజరైన కీసర ఎస్టీఎస్సీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు టి. రాములు మాట్లాడుతూ దళితుల పట్ల వివక్ష కొనసాగరాదని అన్నారు. దళితులకు గల హక్కుల సాధనకు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. దళితులకు గల హక్కులు, విధులకు ఇతరులు ఆటంకం కల్గించరాదని వివక్షకు పాల్పడినట్లయితే వారిపై చట్టారీత్యా చర్యలుంటాయని అన్నారు. ఈ గ్రామంలో అగ్రవర్ణాలు దళితుల పట్ల వివక్షకు పాల్పడితే తమ దృష్టికి తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కావ్య, ఎస్సై శ్రీకాంత్, సాంఘీక సంక్షేమ అధికారి జ్యోతి, వీఆర్ఏ చందు ముదిరాజ్, అంబేద్కర్ సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల పై అవగాహన పెంచుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న తుల్జరాంగౌడ్

**మర్పల్లి సెప్టెంబరు 30 ప్రభాతవార్త** : మర్పల్లి మండలంలోని కోటిపల్లి గ్రామంలో సోమవారం నాడుపౌరహక్కుల సమావేశం నిర్వహించారు. సిరిపురం వార్డెన్ తుల్జరాంగౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పౌరహక్కులు,బాధ్యతలు తెలుసుకోవాలని అన్నారు. పిల్లలను పనిలో పెట్టుకోరాదని,18 సంవత్సరాలు నిండనిదే ఆడపిల్ల పెండ్లి చేయరాదన్నారు. కులమతాలకు అతీతంగా అందరు గ్రామంలో జీవించాలని అన్నారు. ఆర్.ఐ.వెంకటయ్య మాట్లాడుతూ గ్రామంలో ఆ సాంఘిక కార్యక్రమాలు జరుగకుండా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎ ఎస్ఐ వెంకటయ్య, గ్రామ కార్యదర్శి ప్రశాంత్ కుమార్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో జరిగిన విద్యార్థులకు మాక్ పరీక్షలు



మాక్ పరీక్షలను పరిశీలిస్తున్న వసంతకుమారి

**శామీర్‌పేట, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** శామీర్‌పేట మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఎన్ఎఎస్ కింద మాక్ పరీక్షలు విద్యార్థులకు నిర్వహించారు. సోమవారం శామీర్‌పేట మండలంలోని వివిధ గ్రామాల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు మాక్ పరీక్షలు నిర్వహించారు. దీనిలో భాగంగ మజీద్ పూర్‌లోని ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఎంఇఓ వసంతకుమారి సందర్శించి విద్యార్థులు రాస్తున్న మాక్ పరీక్షలను పరిశీలించారు. 3,6,9తరగతుల విద్యార్థులకు మాక్ పరీక్షలు నిర్వహించటం జరిగిందన్నారు. ఈ పరీక్షల ద్వార విద్యార్థుల సామర్థ్యాలు ఏ స్థాయిలో ఉన్నాయనేవి అంఛనా వేయటం జరుగు తుందని ఎంఇఓ వసంతకుమారి పేర్కొన్నారు. ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్‌గుప్త

**ఆమనగల్లు, సెప్టెంబరు30, ప్రభాతవార్త:** దసరా పండుగ పురస్కరించుకుని ఆమనగల్లు పట్టణంలోని శ్రీకన్యక పరమేశ్వరి ఆలయంలో సెప్టెంబర్ 3 నుండి 13వరకు జరిగే దేవి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొనాలని కోరుతూ ఉత్సవ కమిటీ సభ్యులు సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. దేవాలయ అభివృద్ధి, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్‌గుప్త అధ్వర్యంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందజేశారు. అలాగే జాతీయ ఓబీసీ కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్‌లను హైదరాబాద్ నగరంలో కలుసుకుని ఉత్సవాలకు ఆహ్వానించారు. కార్యక్రమంలో కొట్ర మల్లేశ్, బికుమాండ్ల నర్సింహ్మ, బికుమాండ్ల వెంకట్, బికుమాండ్ల రమేశ్ తదితరులు ఉన్నారు. ఈసంధర్బంగా ఉత్సవకమిటీ అధ్యక్షుడు వీరబొమ్మ రాం మోహన్ గుప్త మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగే ఈఏడాది దే విన్ వరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు.

## పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు సన్మానం

**బొంరాస్‌పేట్,సెప్టెంబరు 30,ప్రభాతవార్త** : కొడంగల్ నియోజకవర్గ కార్యవర్గ సమావేశం దౌల్తాబాద్ మండల విద్యాధికారి వెంకట స్వామీ, టీపీయూఎస్ (తెలంగాణప్రాంత ఉపాధ్యాయ సంఘం)జిల్లా అధ్యక్షులు అంజిరెడ్డి అధ్వర్యంలో కెఎస్‌వి పంక్షన్‌హాల్‌లో నాలుగు మండలాలకు సంబంధించి గురువందన కార్యక్రమంను సోమవారం నిర్వహించడం జరిగింది.పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు చంద్రశేఖర్, మల్లయ్య, నారాయణ, బాలరాజ్,క్రిష్ణయ్య, మొగలప్ప, పృథ్వీసంగ్, అనిత, రాములుకు ఈ సమా వేశంలో సన్మానం చేయడం జరిగిందన్నారు‌ జిల్లా ప్రధానకార్య దర్శి మహేంద్ర బహుదూర్, గౌరవ అధ్యక్షులు వెంకటయ్య, పాల్గోన్నారు.

# సభ్యత్వ నమోదుకు భారీగా స్పందన

**కొత్తూర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త** : నరేంద్రమోడీ పాలన నచ్చే స్వచ్ఛందంగా బీజేపీలో చేరుతున్నారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య అన్నారు. కొత్తూర్ మండలంలోని పలు గ్రామాల్లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బీజేపీ పార్టీ కొత్తూర్ మండల అధ్యక్షులు మంగలి రమేష్ ఆధ్వర్యంలో కొడిచర్ల, ఇన్ముల్‌నర్వ తండాల్లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య, అమ్దపురం నరసింహగౌడ్ పాల్గొని పార్టీ సభ్యత్వ కార్య క్రమాన్ని నిర్వహించారుఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... బీజేపీ సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 77లక్షల మందిని సభ్యులుగా చేర్చాలని అన్నారు. బీజేపీ పార్టీ సభ్యత్వం కావాలంటే 8800002024కు మిస్డ్ కాల్ ఇచ్చి సభ్యత్వం నమోదు చేసుకోవచ్చన్నారు. తెలంగాణలో రామరాజ్యం స్థాపన కోసం నడుం బిగించి పోరాడాలన్నారు. ఏ స్వార్థం లేకుండా పోరాడిన వాళ్లే నిజమైన కార్యకర్తలు బీజేపీ కార్య కర్తలన్నారు. తెలంగాణలో అతి తక్కువ కాలంలో తీవ్రమైన వ్యతిరేకత ఎదుర్కొంటున్న పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. బీజేపీని బలోపేతం చేయాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడే కార్యకర్తలకు టిక్కెట్లు ఇవ్వాలన్నదే పార్టీ లక్ష్యమన్నారు. బీజేపీ సభ్యత్వ నమోదును కార్యకర్తలంతా సీరియస్‌గా తీసు కోవాలన్నారు. బీజేపీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ కొత్తూర్ మండల అధ్యక్షులు మంగలి రమేష్, బీజేవైఎం కొత్తూర్ మండల అధ్యక్షులు అంబటి శ్రీశైలం, బీజేపీ సభ్యత్వ నమోదు ఇంచార్జీ బావండ్ల మాణిక్యం, సహ ఇంచార్జీ దాసరి గణేష్, బీజేవైఎం మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీశైలం, ఎస్టీ మోర్చా నాయకులు దయాల శివశంకర్, ఎస్టీ మోర్చా నాయకులు కుమార్, బీజేపీ సీనియర్ నాయకులు దాసరి రాజు పాల్గొన్నారు.



బీజేపీ సభ్యత్వ నమోదు చేస్తున్న బీజేపీ నాయకులు

## ప్రభుత్వ డిగ్రీకళాశాలలో బతుకమ్మ వేడుకలు



డిగ్రీకళాశాలలో బతుకమ్మ సంబురాల్లో విద్యార్థినిలు

**కొడంగల్,సెప్టెంబర్ 30 :** ప్రభాతవార్తకొడంగల్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినిలు బతుకమ్మ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ప్రకృతిలో దొరికే వివిధ రకాల తంగేడు, గునుగు,బంతి, పువ్వులతో బతుకమ్మను పేర్చి సంబరాలను జరుపుకున్నారు.అనంతరం పక్కనే కోనేరులో బతుకమ్మను నిమ్మజ్జనం చేశారు.ఈ సందర్బంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతు తెలంగాణా రాష్ట్రంలో అతి ప్రాచీనమైన బతుకమ్మ పండుగ ఆశ్వయుజ మాఘ అమావాస్య నుంచి తొమ్మిది రోజుల పాటు ఎంతో ఘనంగా జరుపుకుంటారని తెలిపారు.తెలంగాణా సాంస్రృతిని ప్రతిబింబించే పండుగ బతుకమ్మ పండుగను తెలుగు కదలిక సాహిత్య పరిషత్, ఉమెన్స్ ఎంపవర్‌మెంట్ అధ్వర్యంలో విద్యార్దినిలు ఎంతో ఘనంగా జరుపుకోవడం జరిగిందన్నారు.ఈ సందర్బంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి. రాంబాబు,అధ్యాపకులు,సిబ్బంది పాల్గొన్నారు.

## నాటు సారా విక్రయిస్తే చర్యలు



తహసిల్దార్ ముందు బైండోవర్ చేస్తున్న ఎక్సైజ్ కానిస్టెబుల్

**పెద్దేముల్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** నాటు సారా తయారు చేసిన, విక్రయించిన చర్యలు తప్పవని తహసిల్దార్ కిషన్ హెచ్చరించారు. పెద్దేముల్‌మండలం మదనంతాపూర్ గ్రామానికి చెందిన నెనావత్ పాండు సారా విక్రయిస్తున్నారని సమాచారం అందుకున్న ఎక్సైజ్ పోలీసులు దాడులు జరిపిపట్టుకున్నారు. సోమవారం పెద్దేముల్ తహసిల్దార్ కిషన్ ముందు నేనావత్ పాండును ఎక్సైజ్ కానిస్టేబుల్ క్రిష్ణ బైండోవర్ చేశారు. ఈ సందర్బంగాతహసిల్దార్ కిషన్ మాట్లాడుతూ మరోసారి సారా తయారు చేసిన, విక్రయించిన జైలు శిక్ష లేదా జరిమాన తప్పదని హెచ్చరించారు.

## మధ్యాహ్న భోజన విషయంతో నిర్లక్షం తగదు

**పెద్దేముల్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు సమయపాలన తప్పనిసరి పాటించాలని మండల విద్యాదికారి పి.నర్సింగ్‌రావు అన్నారు .సోమవారం పెద్దేముల్ యంఆర్‌సి భవనంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో పి,నర్సింగ్‌రావు మాట్లాడుతూ మద్యాహ్న భోజన విషయంలోనిర్లక్షం తగదని అన్నారు. విద్యాభివృద్ధికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషిచేసి ఎన్‌రోల్‌మెంట్‌ను పెంచే విధంగా చూడాలని అన్నారు. ప్రతిభ గల విద్యార్థులతో పాటు వెనుకబడిన పిల్లలను గుర్తించి వారి సామర్థ్యం కూడా పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు ఓపిక, అంకిత భావంతో పనిచేయాలని, భోధన సమయాన్ని 100 శాతము పెంచే విధంగా చూడాలని అన్నారు.లోటు పాట్లు ఎవైన జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య



**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 30,(ప్రభాతవార్త):** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని జిల్లెడు గ్రామంలో స్వచ్ఛత హి సేవా కార్యమ్రాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పాఠశాల విద్యార్థులు, గ్రామస్థులతో ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ప్రతి పథకాన్ని అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. . గ్రామ ప్రజలందరు బాగస్వాములు కావాలని ఆయన సూచించారు. ఈ కార్యమ్రంలో టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మా రెడ్డి, ఉన్నారు.

## కారుటైరు పగిలి ప్రమాదం.. వ్యక్తి మృతి

**బొంరాస్‌పేట్,సెప్టెంబర్30,ప్రభాతవార్త** : హైదరాబాద్-కొడంగల్ జాతీయ రహదారిపై బొంరాస్‌పేట్ పెద్దచెరువు దగ్గర కారుటైర్ పగిలిపోవడం వలన జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి మృతిచెందిన సంఘటన చోటు చేసుకుంది.ఎస్ఐ అబ్బుల్ రాహుఫ్ తెలిపిన వివరాల ప్రకారం జీజే 14 ఎకె 5424 నంబర్‌గల కారు హైదరాబాద్ నుండి మల్కేడ్‌కు వెలుతుండగా అతీవేగంగా వెళ్ళుతుండగా బొంరాస్‌పేట్ చెరువు దగ్గర కారుటైర్ పగిలి ఎదురుగా వస్తున్న కెఎ 32 సీ 7091 నంబర్‌గల లారీని ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న విశ్వనాథ్ వెంకటరమణయ్య వయస్సు(49) తండ్రి మలకేహడ్ కు తీవ్రగాయాలు కావడంతో ప్రమాదస్థలంలోనే మృతి చెందడం జరిగిందన్నారు.కారును నడుపుతున్న వ్యక్తి రవి కుమార్ వయస్సు(30), వెనక కూర్చున్న వ్యక్తి రవిచంద్రన్‌కు కూడా గాయలుకావడంతో వారిని ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు.ఈ విషయంపై మృతుడి అన్న విశ్వనాథ్ భాస్కర్‌రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## విద్యార్థినులకు సర్టిఫికెట్లు ప్రదానం





కొడంగల్‌లో శిక్షణ అనంతరం సర్టిఫికెట్‌లను అందుకున్న విద్యార్దినిలు

**కొడంగల్,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** : కొడంగల్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని విద్యార్దినిలకు ఉమెన్,ఏ1 శిక్షణ సర్టిఫికెట్‌లను సోమవారం ప్రధానం చేశారు.కళాశాలలో కొనసాగిన ఉమెన్,ఏ1 శిక్షణ ముగియడంతో శిక్షణ అనంతరం కళాశాలలో శిక్షణ పొందిన 110 మంది విద్యార్దినిలకు సర్టిఫికెట్‌లను అందజేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నందారం ప్రశాంత్ హజరై మాట్లాడారు.లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ డైరెక్టర్ అయూబ్‌ఖాన్,కళాశాల ప్రిన్సిపాల్ రఫియా ఖానం,వైస్ ప్రిన్సిపాల్ రాంబాబులతో పాటు హరిప్రియ,అన్నపూర్ణ,స్వప్న,స్వరైపా పాల్గొన్నారు

## మాదిగలకు 12శాతం రిజర్వేషన్‌లు కల్పించాలి



మాదిగల అలైబలై కార్యక్రమ కరపత్రాన్ని విడుదల చేస్తున్న నాయకులు

**కొడంగల్,సెప్టెంబర్ 30ప్రభాతవార్త** : రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని,జిల్లాల వారిగా వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తు త్వరలోనే వికారాబాద్ జిల్లాలో మాదిగల అలైబలై కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీవీఎంసీ మెంబర్ కె.దస్తప్ప,కొడంగల్ తాలూకా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు యూ.రమేష్‌బాబులు తెలిపారు.సోమవారం వారు కొడంగల్‌లో మాదిగల అలైబలై కార్యక్రమ కరపత్రాన్ని విడుదల చేశారు.అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతు ఈ మేరకు అలైబలై కార్యక్రమంపై మాజీ ఎస్సీ ఆర్పోరేషన్ చైర్మేన్ పిడమర్తి రవితో చర్చించినట్లు తెలిపారు.కార్యక్రమానికి వికారాబాద్,చేవేళ్ళ,కొడంగల్,పరిగి తదితర నియోజకవర్గాల నుంచి మాదిగలను పెద్ద ఎత్తున తరలిస్తామని పేర్కొన్నారు. వివిధ ప్రజా సంఘాల నాయకులు ఎన్.రమేష్ బాబు, పి.శ్రీనివాస్,జీ.జగన్మోహన్ తదితరులున్నారు.

## పాఠశాలలను పరిశీలించిన మండల విద్యాధికారి

**బొంరాస్‌పేట్,సెప్టెంబరు30,ప్రభాతవార్త** : బొంరాస్‌పేట్ మండల విద్యాధికారి హరిలాల్ నాందార్‌పూర్,చౌదర్‌పల్లి పాఠశాలలను పరిశీలించారు. ఎన్ఎస్ఏ పరీక్షల నిర్వహణ,విద్యార్థుల చతుర్విద ప్రక్రియతోపాటు హరివిల్లు జోఫుల్ లార్నింగ్, ఎఫ్ఎల్ఎన్ అమలు చేస్తున్న విధానంను పరిశీలించారు.ఉపాధ్యాయులు పాఠశాలకు సమయపాలన కచ్చితంగా పాటించాలని అన్నారు.విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం విషయంలో మెనూను తప్పకుండా పాటించి వారంకు మూడు రోజులు గుడ్డు కచ్చితంగా అందించాలని అయన సూచించారు. వీటితో పాటుగా వివిధ అంశాలను పరిశీలించి అవసరమైన సలహాలు, సూచనలను ఉపా ధ్యాయులకు ఇవ్వడం జరిగిందని అయన తెలిపారు.ఉపాధ్యాయులు రామయ్య, రాజు,జీవన్, సీఆర్‌పిలు సోమ్లనాయక్, శంకరయ్యు పాల్గోన్నారు.

## అంత్యక్రియలకు వెళ్తూ...ట్రాక్టర్ బోల్తా ఒకరు మృతి...మరికొందరికి తీవ్ర గాయాలు

**దౌల్తాబాద్,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త:**అంత్యక్రియలకు వెళ్తూ ట్రాక్టర్ బోల్తాపడి ఒకరు మృతి చెందిగా మరికొందరికి తీవ్ర గాయాలైన సంఘటన వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలో చోటుచేసుకుంది.దౌల్తాబాద్ ఎస్సై రవిగౌడ్,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారంరోజు మండల కేంద్రంలోని ఈర్లపల్లి గ్రామానికి చెందిన మాల లాలప్ప తండ్రి సాయప్ప తన బంధువుల చావుకు మండలంలోని నాగసారం గ్రామానికి టిఎస్31 ఎఫ్7085 నెంబర్ గల ఇంజన్,టిఎస్34 టిఓ897 నంబర్ గల ట్రాలీ ట్రాక్టర్‌పై ఈర్లపల్లి గ్రమానికి చెందిన వ్యక్తులను తీసుకొని వెళ్తున్న సమయంలో ప్రమాదవశాత్తు దేవర్‌ఫస్లావాద్ గ్రామ సమీపంలో రోడ్డు పక్కన ఉన్న కోట్ల క్రపభాకర్‌రెడ్డి యొక్క కంది పోలంలోకి ట్రాక్టర్ దూసుకుపోయి బోల్తా పడింది.ట్రాక్టర్‌లో ఉన్న అమృతమ్మ అనే మహిళ ఎదపై ట్రాక్టర్ ట్రాలీ పడడంతో తనకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతిచెందింది. ట్రాక్టర్‌లో ఉన్న మరికొందరు వ్యక్తులైనా మాల కిష్టప్ప,మాల నర్సప్ప, బొమ్మన్‌పాటి అచ్చప్ప,కోడంగంటి కవిత,కోడంగంటి దస్తమ్మ, గుండెపల్లి భీమమ్మ,మాల బసప్ప,మాల నరసమ్మ,కొత్తపల్లి మల్కప్ప, నందిగామ భీమప్ప,మాల వెంకటమ్మ,మాల లక్ష్మమ్మలకు తీవ్ర గాయాలు కావడంతో వారిని ప్రైవేటు వాహనాల్లో దౌల్తాబాద్,కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు. మృతురాలు అమృతమ్మ భర్త మాల లాలప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### కమ్యూనిటీ పోలింగ్‌లో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు

**దౌల్తాబాద్,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలోని చంద్రకల్ గ్రామంలో కమ్యూనిటీ పోలింగ్‌లో భాగంగా సోమవారం రోజు 10 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని దౌల్తాబాద్ ఎస్సై రవిగౌడ్ తెలిపారు.ఇట్టి సీసీ కెమెరాలను కొడంగల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎన్ శ్రీధర్‌రెడ్డి ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ సంధర్బంగా ఎస్ఐ శ్రీధర్‌రెడి మాట్లాడుతూ...ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని అన్నారు.ఈ సీసీ కెమెరాల ఏర్పాటుతో దొంగతనాలు,చైన్ స్నాచింగ్, వాహనాల దొంగతనాలు,రోడ్లమీద జరుగుతున్నటువంటి హిట్‌అండ్‌రన్ కేసులు కనుగొనుటకు సీసీ కెమెరాలు తోడ్పడుతాయని, దౌల్తాబాద్ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని పోలీసులకు సహకరించాలని సీఐ తెలిపారు.ఈ దౌల్తాబాద్ ఎస్సై రవిగౌడ్, బ్లూకోర్ట్ ఆఫీసర్స్ శివకుమార్,నరేష్,చద్రకల్ గ్రామ మాజీ సర్పంచ్ నర్సిరెడ్డి ఉపసర్పంచ్ నాగరాజు,పోలీస్ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై మహిళలకు అవగాహన



ఎంపిడిఓ కార్యాలయ సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

**కొడంగల్,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** : ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం స్దానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఓఎంఐఎఫ్ అపరేషన్ విర్చి ఇండియా ఫౌండేషన్ వారి అద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళలు పాల్గొన్నారు ఈ.కార్యక్రమంలో ఎంపీడీఓ ఉషశ్రీ మాట్లాడుతు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై వివరించారు.కార్యక్రమంలో ఏపీఎం వెంకన్న మాట్లాడుతు గ్రామాల్లో మహిళలు సంఘాలుగా ఏర్పడి ఆర్ధిక స్వాలంభన కోసం మండల మహిళా ద్వారా అందించే రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్దికంగా అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. సంస్ద కోఆర్డీనేటర్ విజయ్‌కుమార్,జిల్లా కోఆర్డీనేటర్ నారాయణ, ఇస్వప్ప,ఈశ్వరమ్మ,హెల్త్ వర్కర్స్ విజయలక్ష్మీ, భారతమ్మ, బాబమ్మ,అనంతమ్మ,భాగ్యమ్మ పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీలలో యువజన కాంగ్రెస్‌కు స్థానం కల్పించాలి

**ఆమనగల్లు, సెప్టెంబర్30, ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్లు, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ నియామకాలలో యువజన కాంగ్రేస్ శ్రేణులకు పరిగణలోకి తీసుకుని వారికి పదవులు కట్టబెట్టాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరారు. సోమవారం హైదరాబాద్ నగరంలోని ఎమ్మెల్యే నివాసంలో నియోజకవర్గానికి చెందిన పలు మండలాల యువజన కాంగ్రేస్ నాయకులు ఎమ్మెల్యే కసిరెడ్డిని కలుసుకుని వినతిపత్రం అందజేశారు. కల్వకుర్తి మండల అధ్యక్షుడు బీస బాలరాజు, ఆమగనల్లు మండల అధ్యక్షుడు అండేకర్ రాజశేఖర్, ఆమనగల్లు టౌన్ అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, నాయకులు జావేద్, పర్లపాకుల రమేశ్, రమేశ్‌గౌడ్, గొడుగు శ్రీశైలంతో కూడిన యువజన కాంగ్రేస్ బృందం ఎమ్మెల్యేను మార్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ కాంగ్రేస్‌పార్టీకి వెన్నుదన్నుగా ఉంటున్న యువజన కాంగ్రేస్ సేవలను గుర్తించి ఆమనగల్లు, కల్వకుర్తి మార్కెట్ కమిటీల నియామకాలలో సముచిత స్థానం కల్పించాలని కోరారు. యువజన కాంగ్రేస్ శ్రేణులు వ్యయప్రయాసాలకు గురైన కాంగ్రేస్ పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ బలోపేతం నిరంతం శ్రమిస్తుందన్నారు. ఏళ్ళ తరబడిగా పార్టీ కోసం పనిచేస్తున్న యువజన కాంగ్రేస్ నాయకులను సేవలను గుర్తించి వారికి నామినేటెడ్ పదవులలో నియమించి వారి సేవలను గుర్తింపు తీసుకురావాలసిన బాధ్యత పార్టీ పెద్దగా ఎమ్మెల్యేపై ఉందని వారు పేర్కొన్నారు.

## ఘనంగా పోషణమాసం కార్యక్రమం



పోషణమాసం కార్యక్రమంలో పాల్గోన్న అంగన్‌వాడి టీచర్స్

**బొంరాస్‌పేట్,సెప్టెంబర్30,ప్రభాతవార్త** : తుంకిమెట్ల క్లస్టర్ పరిధిలోని ఉన్న అంగన్‌వాడి కేంద్రాల సిబ్బందితో కలిసి ఏర్పుమళ్ళ,లింగన్‌పల్లి గ్రామాలలో పోషకమాసం కార్యక్రమంను సూపర్‌వైజర్ మంజుల కార్యక్రమంను నిర్వహించారు.సోమవారం ఏర్పుమళ్ళ అంగన్‌వాడి కేంద్రం -2లో పోషణమాసం కార్యక్రమంను ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు.సౌష్టికాహరంతో కూడిన ఆహర పదార్థాలు పండ్లు, ఆకుకూరలను అందంగా పేర్చి సౌష్టికాహరం వలన కలిగే ఉపయోగాలను గర్భిణి, బాలింతలు,కిశోర బాలికలు, చిన్నారులకు, పాఠశాల ఉపాధ్యాయులకు వివరించడంతోపాటు ఎచ్ఎం వెంకట్‌రెడ్డి,గ్రామవైద్య అధికారి అక్షయ్, ఉ పాధ్యాయులు నీలకంఠం, అంగన్‌వాడి టీచర్స్ సుజాత, ,గౌసియాబేగం,అర్చన,అనసూయ,కళావతి,కవిత,పద్మ,జయమ్మ,పద్మమ్మ ,బాలమణి,యశోద,స్వరూప,చంద్రకళ,జగదీశ్వరీ,సుగుణ పాల్గోన్నారు.

## పిఆర్ టీయూ ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమం



పీఆర్‌టీయూ సంఘం సభ్యత్వలు తీసుకుంటున్న ఉపాధ్యాయులు

**బొంరాస్‌పేట్,సెప్టెంబర్30,ప్రభాతవార్త** : తెలంగాణ రాష్ట్ర పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం అధ్యర్యంలో బొంరాస్‌పేట్ మండల అధ్యక్షులు అనిల్‌కుమార్,ప్రధానకార్యదర్శి శశిధర్ వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పిఆర్‌టీయూ సంఘం సభ్యత్వంను అందించారు.ఈ సందంర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరంతోపాటు వారికి రావాల్సిన హక్కుల కోసం పీఆర్‌టీయూ సంఘం కృషిచేస్తుందన్నారు.ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, జీవన్‌కుమార్, శ్రీనివాస్,నీలకంఠం,సురేష్ పాల్గోన్నారు.

## పెద్ద ఎల్కిచర్లలో బిజేపి సభ్యత్వనమోదు కార్యక్రమం



ఆన్‌లైన్‌లో సభ్యత్వం నమోదు చేస్తున్న బిజేపి జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాలచారి

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబరు 30,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో సోమవారం భారతీయ జనతాపార్టీ ఆన్‌లైన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భగా ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాలచారి మాట్లాడుతూ బిజేపి పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరువాతన ప్రజల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహులు, అంజనేయులు, కృష్ణయ్య, జంగయ్య, నాయి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.